సూర్య
18 వ వసంతంలోకి ...
visit us @ http://epaper.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శుక్రవారం | 28 ఫిబ్రవరి 2025 | విజయవాడ

సంపుటి 18 | సంచిక 128
| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయణం - హేమంత ఋతువు, మాఘమాసం బ.అమావాస్య ఉ.7.06, శతభిషం మ.3.05, వర్జ్యం రా.9.13 నుంచి 10.45 వరకు
రాహుకాలం ఉ.10.30 నుంచి 12.00 వరకు దుర్ముహూర్తం ఉ.8.51 నుంచి 9.36 వరకు తిరిగి మ.12.37 నుంచి 1.22 వరకు

### అసౌకర్యానికి గురైతే
# క్షమించండి

● కుంభమేళా ముగింపు సందేశంలో మోడీ ● 45 రోజుల పాటు సాగిన కుంభమేళా ● భారతీయ ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది ● పిల్లల నుంచి వృద్ధుల వరకు పవిత్ర సంగమంలో స్నానాలు ● వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉంది ● ట్విట్టర్ ఎక్స్ ఖాతాలో ప్రధాని మోడీ హర్షాతిరేకాలు



ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభమేళా ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు.ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది.

వివరాలు-6లో

### తెలంగాణ రైజింగ్‌ను
# ఎవరూ ఆపలేరు

● హైదరాబాద్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది ● ఏడాదిలో అత్యధిక పెట్టుబడులు వచ్చాయి ● ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్ గా నిలిచాం ● హెచ్‌సిఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి




3లో

హైదరాబాద్‌లో హెచ్ సీఎల్ కేఆర్‌సీ క్యాంపస్ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిరోజూ తాము బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంఓయూల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోందని తెలిపారు. గురువారం హెచ్సిఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు.

### ఉగాదికి పట్టాలెక్కుతున్న
# పీ4 విధానం



2లో

● పేదల సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమం ● అట్టడుగు ప్రజలకు సంపన్న కుటుంబాల తోడ్పాటే పీ4 ● పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలకు అదనంగా సాధికారత కోసం సాయం ● ఆగస్టు కల్లా 5 లక్షల కుటుంబాల ధృవీకరణ పూర్తి ● ముందుగా నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు ● అధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



6లో

## వికసిత్ భారత్‌తో జేబులు ఖాళీ

● కొందరు సంపన్నుల ఖజానా నింపే యంత్రం
● భారత్ సుంకాలు, వాణిజ్య అడ్డంకులను ఎదుర్కొంటోంది
● ప్రపంచవ్యాప్తంగా భారత్ సుంకాలతో పోరాడుతోంది
● కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపణలు

## ప్రశాంతంగా ముగిసిన ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలు

మార్చి 3న తేలనున్న భవితవ్యం

గత కొన్ని రోజులుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో హీట్ పుట్టించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు, తెలంగాణలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. బ్యాలెట్ బాక్సులను ఎన్నికల అధికారులు భారీ భద్రత నడుమ స్ట్రాంగ్ రూమ్లకు తరలించారు. మార్చి 3న ఓట్ల లెక్కింపు జరగనుంది. వచ్చే సోమవారం అభ్యర్థుల భవితవ్యం తేలనుంది. గత వారం పది రోజులుగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో హీట్ పుట్టించిన ఎమ్మెల్సీ ఎన్నికలు ముగిశాయి. ఏపీలో మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి.

6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### అక్రమ రేషన్ బియ్యం వివరాలన్నీ
# బయటకు వస్తాయి




2లో

అక్రమ రేషన్ బియ్యం ఏ రకంగా తరలి వెళ్లిందో, ఎక్కడి నుంచి ఏ లారీ బయల్దేరిందో చెక్పోస్ట్ నుంచి ఏ లారీ దాటిందో అన్నీ బయటకు వస్తాయని మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. కాకినాడ షిప్పుల్లో అక్రమంగా బియ్యం ఎలా రవాణా అయ్యిందో వివరాలన్నీ ప్రభుత్వం వద్ద ఉన్నాయని చెప్పారు.

### తెలంగాణాకు
# కేంద్రం సహకరించాలి

● రాష్ట్రానికి ఏ ప్రాజెక్టు రాకపోయినా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాలి ● గుజరాత్‌లో ప్రధాని మోడీ స్టేట్మెంట్ ఉంది ● దాని మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నాం ● మంత్రి పొన్నం ప్రభాకర్

పట్టభద్రులు అందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం హుస్నాబాద్ టౌన్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారని చెప్పారు.



3లో

## స్కిల్ బితో జర్మన్ భాషాలో శిక్షణ

● ఏటా వెయ్యిమంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీలో ఉద్యోగాలు
● మంత్రి నారా లోకేష్ సమక్షంలో స్కిల్ బి అవగాహన ఒప్పందం



2లో

రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బిఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం, ఎఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపాదేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్కిల్ బి నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... జర్మనీలో వృద్ధుల సంరక్షణ, హాస్పటల్స్‌లో 3లక్షలమంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు.

## అంతా ఇంతే!




సార్, సెల్‌లో వినిపిస్తున్నవి ఆయన బూతులే

### కేంద్ర ప్రభుత్వాన్ని అడిగే
# ఎన్నికల హామీలు ఇచ్చారా?

● తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక నేనా?
● రేవంత్ రెడ్డివి అన్నీ గాలి మాటలు
● సీఎం వ్యాఖ్యలపై స్పందించిన కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించారు. ఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డా లేక నేనా? కేంద్ర ప్రభుత్వాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా? తెలంగాణ కు సంబంధించిన అన్ని ప్రాజెక్టుల విషయంలో నేను రాష్ట్ర ముఖ్యమంత్రులతో మాట్లాడుతూ నిధులు తీసుకొస్తున్నా. రేవంత్ రెడ్డి గాలి మాటలను ప్రజలు అర్థం చేసుకున్నారు.



6లో

# నేడు బడ్జెట్



7లో

● భారీగా కేటాయింపులు ● దీర్ఘకాలిక ప్రణాళికలతో బడ్జెట్ కూర్పు ● తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, ఫ్రీ బస్సు కీలకం ● ఆర్థికంగా లోటున్నా సంక్షేమానికి పెద్దపీట ● రాజధాని ప్రాంతం అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ● డిజిటల్ గవర్నెన్స్, ఐటీ హబ్‌లపైనా ప్రత్యేక దృష్టి ● గ్రామీణ ఆరోగ్య రంగంపైనా మరింత శ్రద్ధ ● రాష్ట్ర ఆర్థికాన్ని స్థిరపరిచేలా పూర్తిస్థాయి బడ్జెట్ ● పలు అంశాలపై కీలక సూచనలు చేసిన సీఎం చంద్రబాబు



### మాజీ ఎంపీ గోరంట్ల
# మాధవ్‌కు నోటీసులు!

● మాధవ్‌కు మార్చి 5న హాజరుకావాలని నోటీసులు జారీ
● పెద్దయెత్తున వైసీపీ కార్యకర్తలు అక్కడకు తరలి వచ్చారు

వివరాలు-2లో

### 8 మంది మృతికి
# సీఎం కారణం

● ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి వ్యవహారం ● ముందస్తు జాగ్రత్తలు తీసుకోకుండా ప్రారంభించారు ● అవినీతి సొమ్ముల కోసం లాలూచీ పడ్డారు ● టన్నెల్ ప్రమాదంపై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

తన అసమర్థతను, పాలనా వైఫల్యాన్ని కప్పివుచ్చు కునేందుకు రేవంత్ రెడ్డి గత ప్రభుత్వంపైన నెపం నెడుతు న్నారని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. గురువారం ఓ జాతీయ మీడియా సంస్థతో ఆయన మాట్లాడారు. ఆడలేక మద్దెల ఓడు అన్నట్లు రేవంత్ రెడ్డి వ్యవహారం ఉందన్నారు.



వివరాలు-7లో



## బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కర్రి సాయి పవన్‌ను అభినందించిన మంత్రి కందుల

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాజమహేంద్రవరం:ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్ లోని అంతర్జాతీయ క్రీడా సముదాయం హల్ద్వానీలో జనవరి 28 నుండి ఫిబ్రవరి 14 వరకు జరిగిన ప్రతిష్టాత్మక 38వ జాతీయ క్రీడల్లో పురుషుల డబుల్స్లో ఏపీ నుండి ప్రాతినిధ్యం వహించి కాంస్య పతకం సాధించిన రాజమండ్ర కుర్రోడు, ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు కర్రి సాయి పవన్ ప్రతి ఒక్కరికీ ఆదర్శమని మంత్రి దుర్గేష్ అన్నారు. గురువారం రాజమహేంద్రవరంలోని మంత్రి కార్యాలయంలో ఈ మేరకు కర్రి సాయి పవన్ తన తండ్రి కర్రి నాగేశ్వరరావుతో కలిసి మంత్రి కందుల దుర్గేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి తనకు వచ్చిన కాంస్య పతకాన్ని మంత్రి దుర్గేష్ కు చూపించారు.

అనంతరం తన మెడలో సంబంధిత పతకాన్ని మంత్రి చేతుల మీదుగా మెడలో వేయించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పవన్ ను అభినందించారు.తన క్రీడా ప్రతిభతో పవన్ రాష్ట్రంతో పాటు తూర్పుగోదావరి జిల్లాకు మంచి పేరు తీసుకురావడం గర్వంగా ఉందన్నారు. క్రీడా రంగంలో పవన్ మరింత ఉన్నతస్థాయికి చేరాలని ఆశీస్సులు అందించారు. ఆట పట్ల పవన్ ప్రదర్శించిన, నిబద్ధత ప్రతి ఒక్క క్రీడాకారుడికి స్ఫూర్తిదాయకం అని కొనియాడారు. ఈ సందర్భంగా పవన్ తల్లిదండ్రులను మంత్రి దుర్గేష్ అభినందించారు.

## మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు నోటీసులు !

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అనంతపురంలోని వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ఇంటికి పోలీసులు వెళ్లారు. ఓ కేసుకు సంబంధించి గోరంట్ల మాధవ్‌కు నోటీసులిచ్చేందుకు విజయవాడ సైబ్ర్ క్రైమ్ పోలీసులు గోరంట్ల మాధవ్ ఇంటికి వచ్చారు. విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు బీఎన్ఎస్ సెక్షన్ 35/3 కింద మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌కు మార్చి 5న హాజరుకావాలని నోటీసులు జారీ చేశారు. కాగా, ఒక ఇంటర్వ్యూలో పోక్సో బాధితురాలి పేరును గోరంట్ల మాధవ్ బయటపెట్టాడని కేసు నమోదైంది. మాజీ మహిళా కమిషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు మేరకు మాధవ్‌కు నోటీసులు ఇచ్చినట్టు పోలీసులు తెలిపారు.అయితే, గోరంట్ల మాధవ్ ఇంటికి పోలీసులు రావడంతో ఆయన్ను అరెస్ట్ చేస్తారన్న ప్రచారంజరగడంతో పెద్దయెత్తున వైసీపీ కార్యకర్తలు అక్కడకు తరలి వచ్చారు.

# ఉగాదికి పట్టాలెక్కుతున్న పీ4 విధానం

● పేదల సాధికారతే లక్ష్యంగా వినూత్న కార్యక్రమం ● అట్టడుగు ప్రజలకు సంపన్న కుటుంబాల తోడ్పాటే పీ4
● పేద కుటుంబాలకు ప్రభుత్వ పథకాలకు అదనంగా సాధికారత కోసం సాయం ● ఆగస్టు కల్లా 5 లక్షల కుటుంబాల ధృవీకరణ పూర్తి ● ముందుగా నాలుగు గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టు ● అధికారులతో సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి, ఫిబ్రవరి 27 : అట్టడుగున ఉన్న పేదల సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న పీ4 కార్యక్రమానికి ఉగాది నుంచి శ్రీకారం చుడుతోంది. పేదలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పీ4 విధానాన్ని ప్రవేశ పెడుతోంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం వివిధ వర్గాలకు అందిస్తున్న పథకాలకు అదనంగా ఈ కార్యక్రమం ద్వారా అట్టడుగున ఉన్న వారికి మరింత చేయూతను ఇచ్చే ప్రయత్నం చేస్తోంది. దీనికి సంబంధించి పీ4, ఫ్యామిలీ ఎంపవర్మెంట్ – బెనిఫిట్ మేనేజ్మెంట్ సిస్టమ్‌పైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గురువారం ఉండవల్లి నివాసంలో శాఖపరమైన సమావేశాన్ని నిర్వహించారు.

**పేదరికం లేని రాష్ట్రమే లక్ష్యం:** సంపదలో పైవరుసలో ఉన్న కుటుంబాలు సమజంలో అట్టడుగున ఉన్న కుటుంబాలకు, మద్దతుగా నిలబడటమే పీ4 విధానం యొక్క ముఖ్య ఉద్దేశం కావాలని ముఖ్యమంత్రి అధికారులకు చెప్పారు. ఇందుకు నిర్మాణాత్మక, స్థిరమెన విధానం ఉండాల్సిన ఆవశ్యకతను ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

**ఉగాది నాటికి అమల్లోకి పీ4 విధానం:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన పీ4 విధానం ఈ ఉగాది నాటికి కార్యరూపం దాల్చేందుకు సన్నాహాలు చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. మొదటగా రాష్ట్రంలోని 4 గ్రామాల్లో పీ4 విధానాన్ని పైలెట్ ప్రాజెక్టు గా అధికారులు రూపొందించారు. ఈ పైలెట్ ప్రాజెక్టుతో 5,869 కుటుంబాలకు లబ్ది పొందుతాయి.

**కుటుంబాల ధృవీకరణ :** ఈ విధానం ద్వారా లబ్ది పొందేందుకు అర్హత ఉన్న కుటుంబాలను జీఎస్డబ్ల్యుఎస్ డేటాబేస్, హౌస్హోల్డ్ సర్వే, గ్రామసభ ధృవీకరణ ద్వారా గుర్తించడం జరుగుతోంది. 2 ఎకరాల మాగాణి లేదా 5 ఎకరాలు మెట్ట భూమి ఉన్న భూ యజమానులను, ప్రభుత్వ ఉద్యోగులను, ఆదాయపు పన్ను చెల్లిస్తున్నవారిని, ఫోర్ వీలర్ వెహికల్ ఉన్నవారిని, 200 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్న వారిని, మున్సిపల్ ఏరియాలో సొంత ఆస్తి ఉన్నవారిని, ఆర్థికంగా ఉన్నతంగా ఉన్న కుటుంబాల వారిని ఈ కార్యక్రమం నుంచి మినహాయించారు. తద్వారా నిజంగా పేదరికంలో ఉన్నవారికి సాయం అందచేయవచ్చని ప్రభుత్వం భావిస్తోంది. దీంతో రాష్ట్రంలోని 40 లక్షల కుటుంబాలు పీ4కు అర్హులుగా ప్రాథమికంగా నిర్ధారించారు.

**కొనసాగుతున్న హౌస్ హోల్డ్ సర్వే :** హౌస్ హోల్డ్ సర్వే మొదటి దశ కింద రాష్ట్రంలో 10 జిల్లాల్లో ఫిబ్రవరి 20 నుంచి సర్వే జరుగుతోంది. ఇది మార్చి 2కి పూర్తవుతుంది. ఈ పది జిల్లాల్లో 52 లక్షల కుటుంబాలు ఉంటే 27 లక్షల కుటుంబాల సర్వే పూర్తయ్యింది. రెండో దశ కింద రాష్ట్రంలో మిగిలిన 16 జిల్లాల్లో హౌస్ హోల్డ్ సర్వే మార్చి 8 నుంచి మొదలుపెట్టి మార్చి 18 నాటికి పూర్తి చేస్తారు. ఈ 16 జిల్లాల్లో 76 లక్షల కుటుంబాలను సర్వే చేయాల్సి ఉంది. పేద కుటుంబాలకు ఇప్పటికే అందుతున్న వివిధ ప్రభుత్వ పథకాలకు అదనంగా వారి సాధికారత కోసం పీ4 విధానం ద్వారా సాయం చేయనున్నారు. ఈ సర్వేలు అట్టడుగున ఉన్న వారిని గుర్తించడానికే తప్ప...వీటి ఆధారంగా ఇప్పటికే ప్రభుత్వ పథకాలు పొందుతున్న లబ్ది దారుల్లో ఎటువంటి మార్పులు చేయరు.

**అనుసంధానమే సమృృఎద్ధి బంధనమ్ :** లబ్దిదారుల ధృఎవీకరణ పూర్తి అయిన తర్వాత సమృృఎద్ధి బంధనమ్ ప్లాట్ఫామ్లో ఆయా కుటుంబాల వివరాలు పొందుపరుస్తారు. లబ్ది పొందాల్సిన కుటుంబాలతో సాయం చేసే కుటుంబాలను అనుసంధానించడమే ప్రభుత్వ పాత్రగా ఉంటుంది. ఎక్కడా ప్రభుత్వం నేరుగా ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించదు. మ్యాచింగ్, ఎనర్జింగ్, ట్రాకింగ్...వరకే ప్రభుత్వ పాత్ర ఉంటుంది. ఇందులో ఎటువంటి ఒత్తిడి ఉండదు....స్వచ్ఛంధంగా ఆయా కుటుంబాలు, వ్యక్తులు ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావచ్చు.

**పీ4లోకి ఆగస్ట్ కల్లా 5 లక్షల కుటుంబాలు :** ఈ ఉగాదికి ముఖ్యమంత్రి చేతుల మీదుగా అమల్లోకి రానున్న ఈ కార్యక్రమంలో ఈ ఏడాది ఆగస్టు నాటికి 5 లక్షల అభిలాషి కుటుంబాలను సమృృఎద్ధి బంధనమ్ కింద తీసుకువచ్చేలా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఉండవల్లి నివాసంలో ముఖ్యమంత్రి నిర్వహించిన సమీక్షా కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ సహా సీనియర్ అధికారులు పీయూష్ కుమార్, కాటంనేని భాస్కర్, ప్లానింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వనాథ శతకం పుస్తకాన్ని ఆవిష్కరించిన గవర్నర్ బండారు దత్తాత్రేయ



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ శ్రీ విశ్వనాథ శతకం అనే పుస్తకాన్ని వర్చువల్గా ఆవిష్కరించారు. హర్యానా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ గురువారం రాజ్ భవన్ నుండి డాక్టర్ హరిణి రచించిన శ్రీ విశ్వనాథ శతకం అనే పుస్తకాన్ని వర్చువల్గా ఆవిష్కరించారు.ఆస్ట్రేలియాలోని తటవర్తి గురుకులం ఆధ్వర్యంలో గ్రాండ్ వర్చువల్ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది.

శ్రీ విశ్వనాథ శతకం, డాక్టర్ హరిణి దుద్యాలచే ఒక విశేషమైన సాహిత్య రచన, ఇది శ్రీ కాశీ విశ్వనాథునికి కవితా నివాళి మరియు ఆటవెలది ఛందస్సులో వ్రాసిన 114 పద్యాలను కలిగి ఉంది. ఈ అత్యద్భుతమైన సాహిత్య సృఎజన భగవంతుని పట్ల భక్తి మరియు భక్తి యొక్క దైవిక సారాన్ని సంగ్రహిస్తుంది మరియు శాస్త్రీయ కవిత్వ గొప్పతనానికి నిదర్శనంగా నిలుస్తుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గవర్నర్ శ్రీ దత్తాత్రేయ ప్రసంగిస్తూ సాంప్రదాయ సాహిత్య రూపాలను పరిరక్షించడంలో మరియు ప్రోత్సహించడంలో డాక్టర్ హరిణి దుద్యాల అంకితభావాన్ని కొనియాడారు. భారతదేశ సాంస్కృఎతిక మరియు ఆధ్యాత్మిక వారసత్వాన్ని సుసంపన్నం చేయడంలో ఇటువంటి రచనల ప్రాముఖ్యతను ఆయన నొక్కి చెప్పారు. వర్చువల్ లాంచ్లో సాహిత్య ప్రేమికులు, విద్వాంసులు మరియు సాంస్కృఎతిక వ్యసనపరులు విస్తృఎత స్థాయిలో పాల్గొన్నారు. చర్చలు మరియు పారాయణాలు శ్రీ విశ్వనాథ శతకం యొక్క లోతు మరియు సాహిత్య సౌందర్యాన్ని ఎత్తిచూపాయి . తటవర్తి గురుకులం, ఆస్ట్రేలియా, హాజరైన వారందరికీ కృఎతజ్ఞతలు తెలియజేసింది. భారతదేశ అనాదిగా సంప్రదాయాలను సమర్థించే రచనలకు మద్దతు ఇవ్వడం ద్వారా సాహిత్య నైపుణ్యాన్ని పెంపొందించడానికి తన నిబద్ధతను పునరుద్ఘాటించింది.

## అక్రమ రేషన్ బియ్యం వివరాలన్నీ బయటకు వస్తాయి



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి: అక్రమ రేషన్ బియ్యం ఏ రకంగా తరలి వెళ్లిందో, ఎక్కడి నుంచి ఏ లారీ బయల్దేరిందో చెక్పోస్ట్ నుంచి ఏ లారీ దాటిందో అన్నీ బయటకు వస్తాయని మంత్రి కొల్లు రవీంధ్ర అన్నారు. కాకినాడ షిప్పుల్లో అక్రమంగా బియ్యం ఎలా రవాణా అయ్యిందో వివరాలన్నీ ప్రభుత్వం వద్ద ఉన్నాయని చెప్పారు. అదే విధంగా పేర్నినాని అకౌంట్లో డబ్బులు ఏ విధంగా వచ్చాయి?పేర్నినాని భార్య జయసుధ అకౌంట్లో డబ్బులు ఎలా క్రెడిట్ అయ్యాయో ఇలా అన్నీ బయటకు వస్తాయని: మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు.

# పరమశివుని ఆశీస్సులతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

● ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావన కలిగి ఉండాలి ● ఆలయాల అభివృద్ధిపై ఎన్డీఏ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది
● మహాభక్తి ఛానెల్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఎం
● ఛానెల్ చైర్మన్ మారెళ్ళ వంశీ, సిబ్బందికి అభినందనలు తెలిపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆ పరమశివుని ఆశీస్సులతో రాష్ట్రం సర్వతోముఖాభివృఎద్ధి చెందాలి. మహాశివ రాత్ర పర్వదినంలో మహ గ్రూప్ ఆధ్వర్యంలో మహ భక్తి చానల్ ప్రారంభం కావడం సంతోషాన్ని కలిగిస్తోంది. రంజని అఖాడా మహామండలేశ్వర్ స్వామి కైలాసానంద గిరి జీ మహారాజ్ తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వ జన్మ సుకృఎతంగా భావిస్తున్నాను. ఈ సందర్భంగా మహ టీవీ వంశీని, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందిస్తున్నానని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. గుంటూరు జిల్లా నంబూరు నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా జరిగిన మహాటీవీ ప్రారంభోత్సవ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మహ భక్తి చానల్ ను ప్రారంభించారు. మహ రుద్రాభిషేకంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... పవిత్ర కార్యక్రమానికి విచ్చేసిన ప్రజలందరికీ శివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. కైలాసానంద గిరి జీ మహారాజ్ గారితో ఉంటే ఎంతో శక్తి వస్తోంది. దీక్షతో ఆయన కుంభమేళా ఘనంగా నిర్వహించారు. ఆంధ్రజ్యోతిలో రిపోర్టర్ గా పనిచేసిన వంశీ మహాటీవీని నడిపించడం గొప్ప విషయం. మహాభక్తి చానల్ ఏర్పాటుతో వంశీ చరిత్ర సృష్టించాడు. చిన్న చిన్న వ్యక్తులు కూడా అసాధారణమైన శక్తులుగా తయారవుతారు అనడానికి వంశీ ఉదాహరణ. వంశీ నమ్మిన సిద్ధాంతం కోసం నిలబడే వ్యక్తి. వంశీ ఎవరికీ భయపడడు. మహా భక్తి చానల్ ద్వారా ఓవైపు ప్రజల్లో ఆధ్యాత్మిక చైతన్యం తీసుకువస్తూ మరోవైపు విలువలు కాపాడే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.

భగవంతుని ధ్యానిస్తే ఒత్తిడి మాయం

నేడు ఉద్యోగులు, వ్యాపారులు, విద్యార్థులు అందరిలో టెన్షన్ ఎక్కువవుతోంది. దేవునిపై భారం వేసినప్పుడు ధైర్యం వస్తుంది. ఒకప్పుడు చిన్న ఆపరేషన్ కోసం అమెరికా వెళ్లేవాళ్లం. కానీ నేడు ఏఐ సాయంతో మెరుగైన సేవలు పొందుతున్నాం. మనశ్శాంతికి మాత్రం ఎటువంటి మందు లేదు. ఇందుకు దేవుని ఆరాధనే పరిష్కారం.

పేదరికం లేని సమాజమే నా లక్ష్యం

ఎన్డీఏ ప్రభుత్వం దేవాలయాలపై దృఎష్టి పెట్టింది. ఆలయాల అభివృఎద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం. మన పిల్లలకు ఆధునిక పరిజ్ఞానం ముఖ్యమే. అవన్నీ సంపద సృఎష్టికి పనికివస్తాయి. దాంతోపాటు ఆధ్మాత్మిక చింతన కూడా అవసరం . కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని అభివృఎద్ధి వైపు నడిపిస్తున్నాం. మోదీ, పవన్, నాపై నమ్మకంతో ప్రజలు అఖండ విజయం అందించారు. ప్రజలు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెడతాం. పేదరికం లేని సమాజం నా లక్ష్యం. మన రాష్ట్రం , మన దేశం సుభిక్షంగా, సుసంపన్నంగా ఉండాలని ఆ పరమశివుని కోరుకున్నట్టు సీఎం చంద్రబాబు అన్నారు.

### ప్రజాస్వామ్య దేశంలో ఓటే ఆయుధం : సీఎం చంద్రబాబు

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రజాస్వామ్య దేశంలో ఓటే అతిపెద్ద ఆయుధం అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. అభిప్రాయాన్ని తెలపడానికి, ప్రజాస్వామ్యాన్ని చైతన్య పరచడానికి ఓటు ద్వారా అవకాశం కలుగుతుందన్నారు. కృఎష్ణా-గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉండవల్లిలోని గాదె రామయ్య సీతారావమ్మ ఎంపీయూపీ స్కూల్ బూత్లో మంత్రి నారా లోకేష్తో కలిసి వెళ్లి ఓటు వేశారు. అనంతరం మాట్లాడుతూ...ఓటు వేయడం అందరి బాధ్యత అని, దాన్ని హక్కుగా వినియోగించుకోవాలని అన్నారు. అభివృఎద్ధి, సంక్షేమం, దేశ ప్రతిష్టకు ఓటు బలంగా పని చేస్తుందని అన్నారు.

## నెయ్యిలో కల్తీ వాస్తవమే

### సిట్ విచారణలో ఏ5 అంగీకారం

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీకి సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ జరిగింది వాస్తవమేనని ఏ5 అపూర్వ చావడా సిట్ విచారణలో తెలిపినట్లు సమాచారం. కెమికల్ ఇంజినీరింగ్ చదివిన తాను నెయ్యిలో రసాయనాలు కలిపానని విచారణ సందర్భంగా అంగీకరించినట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆ రసాయనాలను ఎక్కడి నుంచి సేకరించారని ఎంత మోతాదులో వినియోగించారని, ఇంకా ఇందులో ఎవరెవరి పాత్ర ఉందనే విషయాలపై తదుపరి దర్యాప్తు అవసరమని సిట్ భావించింది. అందుకోసం అపూర్వ చావడాను మరోసారి కస్టడీకి అప్పగించాలని కోరుతూ తిరుపతి రెండో అదనపు మున్సిఫ్ కోర్టులో సిట్ తరఫున న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేశారు.ఆయనతోపాటు ఏ3 విపిన్ జైన్‌ను కూడా కస్టడీకి ఇవ్వాలని కోరారు. సిట్ తరఫున స్థానిక ఏపీపీ, విజయవాడలోని సీబీఐ కోర్టు ఏపీపీ వాదనలు వినిపించారు. మరోవైపు భోలేబాబా ఆర్గానిక్ డెయిరీ డైరెక్టర్లు విపిన్ జైన్ (ఏ3), పొమిల్ జైన్ (ఏ4) దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను వారి తరఫు న్యాయవాదులు ఉపసంహరించుకున్నారని ఏపీపీ పి. జయశేఖర్ తెలిపారు. కస్టడీ పిటిషన్ పెండింగ్‌లో ఉన్నందున బెయిల్ విజ్ఞప్తిని వెనక్కు తీసుకున్నామని న్యాయవాదులు తెలిపారు. దీంతో జడ్జి కోటేశ్వరరావు వారి పిటిషన్‌ను డిస్మిస్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు.

# స్కిల్ బి ద్వారా నర్సింగ్ స్టూడెంట్స్‌కు జర్మన్ భాషలో శిక్షణ

● ఏటా వెయ్యిమంది నర్సింగ్ విద్యార్థులకు జర్మనీలో ఉద్యోగాలు ● మంత్రి నారా లోకేష్ సమక్షంలో స్కిల్ బి అవగాహన ఒప్పందం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో బిఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం, ఎఎన్ఎం విద్యనభ్యసించే విద్యార్థినులకు జర్మనీ, ఐరోపాదేశాల్లో ఉద్యోగావకాశాలు లభించేలా శిక్షణ ఇప్పించేందుకు ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, స్కిల్ బి నడుమ అవగాహన ఒప్పందం కుదిరింది. రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సమక్షంలో ఇరుపక్షాలు ఎంఓయుపై సంతకాలు చేశాయి.

ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... జర్మనీలో వృఎద్ధుల సంరక్షణ, హాస్పటల్స్ లో 3లక్షలమంది నర్సింగ్ అభ్యర్థుల కొరత ఉందని తెలిపారు. యూరప్ లో ముఖ్యంగా జర్మనీలో అవకాశాలను అందిపుచ్చుకునేందుకు గాను రాష్ట్రంలో నర్సింగ్ విద్యనభ్యసించిన విద్యార్థినులకు స్కిల్ బి ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృఎద్ధి శిక్షణ ఇచ్చేందుకు ఈ ఒప్పందం దోహదపడుతుందని తెలిపారు. ఈ శిక్షణ వల్ల ప్రతిఏటా వెయ్యిమంది నర్సింగ్ విద్యార్థినులకు జర్మనీలో అత్యుత్తమ ప్యాకేజితో ఉద్యోగాలు లభిస్తాయని చెప్పారు. స్కిల్ బి ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కో ఫౌండర్ వింజమూరి రవిచంద్రగౌతమ్, సిఇఓ ఉజ్వల్ చౌహాన్ మాట్లాడుతూ... తమ సంస్థ ఆధ్వర్యాన ఇప్పటివరకు 10వేలమందికిపైగా విదేశాల్లో ఉద్యోగాలు కల్పించినట్లు చెప్పారు. స్కిల్ బి అంతర్జాతీయస్థాయి అత్యుత్తమ రిక్రూట్మెంట్ స్టార్టప్లలో ఒకటిగా ఉందని తెలిపారు. జర్మనీ, పోలాండ్, హంగేరీ, లిథువేనియా, లాట్వియా, ఇతర తూర్పు ఐరోపా దేశాలకు తమ సంస్థ ద్వారా అభ్యర్థులను రిక్రూట్ చేస్తున్నామని అన్నారు. ఎపిఎస్ఎస్డిసి భాగస్వామ్యంతో బిఎస్సీ నర్సింగ్, జిఎన్ఎం, ఎఎన్ఎం స్పెషలైజేషన్ తో గ్రాడ్యుయేషన్ పొందిన నర్సులకు జర్మన్ భాషలో ఉచిత శిక్షణ ఇచ్చి, ప్లేస్ మెంట్ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. స్కిల్బీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఎపిఎస్ఎస్డిసిలు భాషా నైపుణ్య కొరతను పరిష్కరించి, ఎపిని నైపుణ్య రాజధానిగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలు, విశాఖపట్నంలోని ప్రైవేటు నర్సింగ్ కళాశాలలు, ఉమ్మడి తూర్పుగోదావరి, విజయనగరం, శ్రీకాకుళం పరిసర ప్రాంతాల్లోని 4వేలమందికి పైగా నర్సింగ్ విద్యార్థులకు స్కిల్ బి ద్వారా జర్మన్ భాషలో నైపుణ్యాభివృఎద్ధి శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి స్కిల్ డెవలప్ మెంట్ అండ్ ట్రైనింగ్ ముఖ్య కార్యదర్శి కోన శశిధర్, ఎపిఎస్ఎస్డిసి సిఇఓ గణేష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరక్టర్ మనోహర్, మెడిక్రూటర్ ఎండి రోనాల్డ్ రెస్కే పాల్గొన్నారు.

## పోసానికి హార్ట్ ప్రాబ్లమ్? మెడికల్ టెస్టుల్లో..!



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : చంద్రబాబు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్ సహ కూటమి నేతలపై అనుచిత వ్యాఖ్యల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ అరెస్టు అయిన టాలీవుడ్ నటుడు, వైసీపీ నేత పోసాని కృఎష్ణమురళిని కోర్టులో హాజరుపర్చేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. నిన్నరాత్రి హైదరాబాద్ లో అరెస్టు చేసిన తర్వాత పోసానిని రాయలసీమలోని అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లెకి తీసుకొచ్చిన పోలీసులు అక్కడే వైద్య పరీక్షలు నిర్వహించి కోర్టులో హాజరుపర్చేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

అయితే పోసానికి నిర్వహించిన వైద్య పరీక్షల్లో ఆయనకు గుండె సంబంధిత సమస్యలు ఉన్నట్లు డాక్టర్లు గుర్తించారు. ప్రస్తుతానికి పోసాని హెల్త్ కండిషన్ నార్మల్‌గా ఉందని మెడికల్ ఆఫీసర్ తెలిపారు. పోసానికి గుండెసంబంధిత సమస్యలున్నాయని, హార్ట్‌కు సంబంధించిన మెడిసిన్స్ వాడుతున్నారని గుర్తించారు. అలాగే వైద్య పరీక్షల తర్వాత పోలీసుల విచారణకు పోసాని సిద్ధమయ్యారని మెడికల్ ఆఫీసర్ గురుమహేష్ వెల్లడించారు. ఈ విచారణ తర్వాత ఆయన్ను కోర్టులో హాజరు పర్చబోతున్నారు.

మరోవైపు పోసాని అరెస్టు తర్వాత ఆయనకు అండగా ఉండేందుకు పలువురు వైసీపీ నేతల్ని, లాయర్లను అధినేత జగన్ అన్నమయ్య జిల్లాకు పంపినట్లు తెలుస్తోంది. పోసాని భార్య కుసుమలతో ఫోన్లో మాట్లాడిన జగన్.. పొన్నవోలు సుధాకర్ రెడ్డి సహ పలువురు లాయర్లను ఆయన వద్దకు పంపుతున్నట్లు తెలిపారు. అటు హైకోర్టు లాయర్ బాల కూడా పోసాని అరెస్టుకు వ్యతిరేకంగా పిటిషన్ దాఖలు చేస్తున్నట్లు వెల్లడించారు. మరోవైపు పోసానిని ఉంచిన ఓబులవారిపల్లె పోలీసు స్టేషన్ కు వచ్చిన వైసీపీ నేతల్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో వారితో వైసీపీ నేతలు వాగ్వాదానికి దిగారు.

## విశాఖ గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో కేరీర్ ఫెయిర్

● 10వేల మంది యువతీ, యువకులకు ఉద్యోగ అవకాశాలు
● పోస్టర్ ను ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్




అమరావతిః విశాఖపట్నం గీతం యూనివర్సిటీలో మార్చి 5,6 తేదీల్లో నాస్కామ్, ఏపీ ప్రభుత్వం సంయుక్తంగా కెరీర్ ఫెయిర్ నిర్వహించనున్నారు. ఈ కెరీర్ ఫెయిర్ లో ఐటీ, ఐటీఈఎస్ 49 కంపెనీలతో యువతీ, యువకులకు సుమారు 10వేల ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్ ను మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆవిష్కరించారు. 2024, 2025 ఏడాదుల్లో ఉత్తీర్ణులైన నిరుద్యోగ యువతీ, యువత రిజిస్ట్రేషన్ చేసుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో నాస్కామ్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ఉప్మిత్ సింగ్, నేషనల్ లీడ్ ఉదయ్ శంకర్, ఏపీ లీడ్ ప్రవీణ్ కుమార్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## పోసాని అక్రమ అరెస్ట్‌ను ఖండించిన జగన్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : సినీనటుడు పోసాని కృఎష్ణమురళి అరెస్ట్ ను వైయస్ఆర్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి ఖండించారు. అరెస్ట్ నేపథ్యంలో హైదరాబాద్ లోని ఆయన భార్య పోసాని కుసుమ లతను గురువారం ఫోన్‌లో మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వ పాలన నిరంకుశంగా సాగుతోందని, ఈ అరెస్ట్ విషయంలో పోసాని కృష్ణమురళికి వైయస్ఆర్సీపీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. జరుగుతున్న వ్యవహారాలను ప్రజలు, దేవుడు చూస్తున్నారని, కష్ట సమయంలో ధైర్యంగా ఉండాలన్నారు. పార్టీ తరుపున న్యాయ పరంగా సహాయం అందిస్తామని, ఇప్పటికే పార్టీకి సంబంధించిన సీనియర్ న్యాయవాదులకు ఈ వ్యవహారాన్ని అప్పగించామని తెలిపారు.

# గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ

● బీసీ బిడ్డలకు నాణ్యమైన విద్య, భద్రత కల్పనే సీఎంచంద్రబాబు లక్ష్యం ● మరుగుదొడ్లు, బాత్ రూమ్ లు, మెనూపై రోజూ ఫొటోలు పంపాల్సిందే ● స్టడీ అవర్ల నిర్వహణపైనా క్లిక్ మనిపించాల్సిందే ● మంత్రి సవిత ఆధ్వర్యంలో ఫొటోల పరిశీలన ● ప్రభుత్వ అప్రమత్తతతో ఎంజేపీ స్కూళ్లో అత్యుత్తమ ఫలితాలు ● ఏటా గురుకులాల సీట్లకు పెరుగుతున్న డిమాండ్

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : అమరావతి : బీసీ బిడ్డల చదువుపై సీఎం చంద్రబాబునాయుడు నేతృఎత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రత్యేక దృఎష్టి సారించింది. మహాత్మా బావూజీ గురుకుల విద్యాలయాలపై ప్రత్యేక పర్యవేక్షణ చేస్తోంది. నాణ్యమైన విద్య అందిచడమే కాకుండా ఆహార, వసతి భద్రత కల్పించేలా పకడ్బందీ చర్యలు తీసుకుంటోంది. వెనుకబడిన తరగతులను అన్ని రంగాలతో పాటు విద్యలోనూ ముందుకు తీసుకురావాలన్న లక్ష్యంతో అన్న ఎన్టీఆర్ బీసీ హాస్టళ్లకు, గురుకులాలకు శ్రీకారం చుట్టారు. పేదరికంతో బీసీ బిడ్డలు విద్యకు దూరం కాకుడదన్న సదుద్దేశంతో ఎన్టీఆర్ హాస్టళ్లను, గురుకులాలను ఏర్పాటు చేశారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు సైతం బీసీ విద్యార్థుల చదువులపై ప్రత్యేక దృఎష్టి సారించారు. ప్రస్తుతం రాష్ట్రంలో 108 ఎంజేపీ స్కూళ్లు ఉండగా, వాటిలో 106 టీడీపీ ప్రభుత్వాలే మంజూరు చేశాయి. బీసీ విద్యార్థుల విద్యోన్నతికి టీడీపీ ప్రభుత్వాలు ఎంతటి ప్రాధాన్యమిస్తున్నాయో ఇట్టే అర్థమవుతుంది. కేవలం గురుకులాల స్థాపనతోనే సరిపెట్టకుండా నాణ్యమైన విద్య, భోజన, వసతితో పాటు నిరంతరం విద్యుత్ సదుపాయం ఉండేలా చర్యలు తీసుకుంది. విద్యార్థులకు భద్రతకు భరోసా కల్పించేలా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం గురుకులాల్లో సీసీ కెమెరాలు సైతం ఏర్పాటు చేయిస్తోంది. పరిశుభ్రమైన తాగునీటిని అందించడానికి ఆర్వో ప్లాంట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటోంది. దీంట్లో భాగంగా ఇప్పటికే పలు గురుకుల పాఠశాలలో ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేశారు. నిష్ణాతులైన ఉపాధ్యాయులతో స్టడీ అవర్లు నిర్వహిస్తోంది. రాష్ట్రంలో వ్యాప్తంగా ఉన్న అన్ని గురుకుల పాఠశాలల్లోనూ కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తోంది. తొలి విడతగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 25 గురుకులాల్లో కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేశారు. త్వరలో మిగిలిన పాఠశాలల్లోనూ ల్యాబ్ లు ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకోసం కోట్లాది రూపాయలను ప్రభుత్వం వెచ్చిస్తోంది. బీసీ విద్యార్థులకు వెచ్చించే ప్రతి రూపాయి సద్వినియోగం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం గురుకులాలపై నిరంతర పర్యవేక్షణ చేయిస్తోంది. రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత ఆధ్వర్యంలో గురుకుల కార్యదర్శి నేతృఎత్వంలో రాష్ట్ర సచివాలయం నుంచి పర్యవేక్షణ చేస్తున్నారు. గురుకులా నిర్వహణపై ప్రతి ఎంజేపీ స్కూల్ నుంచి ఏ రోజుకారోజు వాట్సాప్ ద్వారా ఫొటోలు తెప్పించుకుంటున్నారు. ఫొటోలు పరిశీలిస్తూ.. నిబంధనలు అతిక్రమిస్తే వెంటనే సరిదిద్దేలా సూచనలు చేస్తున్నారు. నిరంతరం పకడ్బందీ పర్యవేక్షణతో ఎంజేపీ స్కూళ్ల నిర్వహణపై ప్రశంసలు వెల్లువెత్తున్నాయి.

**రోజూ ఫొటోలు పంపాల్సిందే... :** బీసీ విద్యార్థుల భద్రతకు చంద్రబాబు అధిక ప్రాధాన్యమిస్తోంది. దీనిలో భాగంగా గురుకులా నిర్వహణపై ప్రత్యేక దృఎష్టి సారించింది. ఒకవైపు జిల్లా అధికారులు తరుచూ విజిట్ చేస్తున్నా... స్వయంగా గురుకుల సిబ్బందే బాధ్యత వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు, పరిసరాల శుభ్రత, మెనూ అమలు, ఆహార్యం నాణ్యత, స్టడీ అవర్ల నిర్వహణ ఇలా అన్నింటిపైనా వాట్సాప్ ద్వారా ఫొటోలను నేరుగా గురుకుల కార్యదర్శికి పంపేలా ఆదేశాలు జారీచేసింది. ప్రతి రోజూ శుభ్రపరిచిన మరుగుదొడ్లు, బాత్ రూమ్‌ల ఫొటోలను గురుకులాల వార్డెన్లు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. మెనూ ప్రకారం ఆహారం తయారు చేసి, సిబ్బంది వాటిని రుచి చూసిన తరవాత విద్యార్థులకు అందిస్తారు. ఈ ఫొటో కూడా పంపాల్సి ఉంటుంది. స్టడీ అవర్ల నిర్వహణతో విశ్రాంతి గదుల శుభ్రతపైనా కూడా ఫొటోలు అప్ లోడ్ చేయాల్సి ఉంటుంది. ఈ ఫొటోలను మంత్రి సవిత, గురుకుల కార్యదర్శి మాధవీలత ఎప్పకప్పుడు పరిశీలిస్తూ, తగిన సలహాలు సూచనలు అందజేస్తుంటారు.

**గురుకుల సీట్లకు విపరీతమైన డిమాండ్ :** కార్పొరేట్ విద్యా సంస్థలకు ధీటుగా బీసీ బిడ్డలకు ఎంజేపీ స్కూళ్ల ద్వారా సీఎం చంద్రబాబునాయుడు ప్రభుత్వం నాణ్యమైన విద్యనందిస్తోంది. నిష్ణాతులైన ఉపాధ్యాయుల బోధనతో ప్రతి ఏటా టెన్త్, ఇంటర్, డిగ్రీలో ఎంజేపీ స్కూళ్లు అత్యుత్తమ ఫలితాలు రాబడుతున్నాయి. ముఖ్యంగా టెన్త్ లో ఏటా వంద శాతం మేర ఫలితాలు వస్తున్నాయి. ఎంజేపీ విద్యార్థులు విద్యలో రాణిస్తూనే క్రీడల్లోనూ నైపుణ్యం ప్రదర్శిస్తున్నారు. ఎందరో విద్యార్థులు జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో సత్తా చాటుతున్నారు. దీంతో ఎంజేపీ స్కూళ్లలో తమ పిల్లలను చేర్చడానికి విద్యార్థుల తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారు. ప్రతి ఏటా ఎంజేపీ స్కూళ్లలో ప్రవేశాలకు నిర్వహించే ఎంట్రన్స్ టెస్ట్ ల్లో వేలాది మంది విద్యార్థులు పాల్గొంటున్నారు. గడిచిన ఎనిమిది నెలల కాలంలో పెనుకొండలోని రాంపురంలోనూ, నెల్లూరు జిల్లా ఆత్మకూరులోనూ నూతన గురుకులాల స్కూళ్లను చంద్రబాబు ప్రభుత్వం ప్రారంభించింది.

## లెక్కలు తేల్చారు-ఉద్యోగాలు కేటాయించారు

● సచివాలయాల్లో మిగులు సిబ్బంది గుర్తింపు
● నియోజకవర్గానికి ఐదుగురు చొప్పున కేటాయింపు?

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : స్వర్ణాంధ్ర విజన్ -2047 అమలు దిశలో రాష్ట్రప్రభుత్వం జోరుగా కసరత్తు చేస్తోంది. దీనిలో భాగంగా ఇప్పటికే గ్రామ, వార్డు సచివాలయాల్లో మిగులు సిబ్బందిని గుర్తించింది. వీరిని క్షేత్రస్థాయిలో విజన్ అమలు యంత్రాంగం (యాస్పిరేషనల్ ఫంక్షనరీస్)గా వినియోగించుకోవాల ని భావిస్తోంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం రాష్ట్ర వ్యాప్తంగా 15,498 మందిని మిగులు ఉద్యోగులు ఉన్నట్లు ప్రభుత్వం లెక్కలు తేల్చింది. ఇందులో గ్రామ సచివాలయాల్లో 12,126 మంది, వార్డు సచివాలయాల్లో 3,372మంది మిగులు ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం. గ్రామ సచివాలయాల్లో మిగులు ఉద్యోగుల్లో అత్యధికంగా సర్వేయర్లు (గ్రేడ్-3) 4,722మంది, గ్రామ మహిళా పోలీసులు 2,107 మంది, విఆర్ఓలు 2,899 మంది వార్డు ప్లానింగ్, రెగ్యులరేషన్ కార్యదర్శులు 1,336మంది ఉన్నారు. వార్డు సచివాలయాల్లో అత్యధికంగా వార్డు రెవెన్యూ కార్యదర్శులు 1,006మంది, వార్డు, ప్లానింగ్ రెగ్యులేషన్ కార్య దర్శులు 1,336మంది మిగులు సిబ్బందిగా తేలారు. వీరిలో అర్హులను విజన్-2047 విధుల్లో వినియోగించుకోవాలని ప్రభుత్వం భావిస్తోంది. తొలిదశలో ఒక్కో నియోజకవర్గానికి ఐదుగురు సిబ్బందికి విజన్ బాధ్యతలు అప్పగించాలని నిర్ణయిం చినట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో విజన్ లక్ష్యాల అమలు తీరును పర్యవేక్షించడం, అందుకు అవసర మైన సూచనలు చేయడం వీరి ప్రధాన పనిగా ఉంటుందని చెబుతున్నారు. ప్రభుత్వ ఆదేశాలు మారుమూల గ్రామాల్లో సైతం అమలయ్యేలా మార్గదర్శకాలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది.

మార్చి నెలాఖరు నుండే

విశ్వసనీయ సమాచారం ప్రకారం మార్చి నెలాఖరు నుండే విజన్ అమలు ప్రక్రియ క్షేత్రస్థాయిలో ప్రారంభం కానుంది. మిగులు ఉద్యోగులుగా ఇప్పటికే గుర్తించిన వారి వివరాలను అందజేయాలని ప్రణాళికా శాఖ సచివాలయాల శాఖను ఇప్పటికే కోరింది. మిగులు ఉద్యోగుల్లో బిటెక్, ఎంటెక్ వంటి ఉన్నత విద్యార్హతలు ఉన్న వారితో పాటు, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, గ్రీన్ ఎనర్జీపై అవగాహన ఉన్న వారిని గుర్తించి విజన్ అమలు కోసం వినియోగించుకుంటామని అధికారులు చెబుతున్నారు.



# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు

**పశ్చిమ గోదావరి జిల్లాలో 65.43 శాతం**
**విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం**
**కృష్ణా, గుంటూరు జిల్లాల్లో 61.99 శాతం**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు ముగిశాయి. అక్కడక్కడ చిన్న చిన్న గొడవలు మినహా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసింది. ఆంధ్రప్రదేశ్ లో మూడు స్థానాలకు.. తెలంగాణలో మూడు స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. సాయంత్రం 4 గంటల వరకు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. పోలింగ్ వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. మార్చి 3వ తేదీన ఎన్నికల కౌంటింగ్ జరగనుంది. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సమయం ముగిసే నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో 65.43 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం పోలింగ్ నమోదు అయింది. కృష్ణా, గుంటూరు జిల్లాల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి ఎన్టీఆర్ జిల్లాలో 61.99 శాతం నమోదు అయింది.

### మా కుటుంబం మీద

# దాడి తప్ప మరోకటిలేదు

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్సీ కవిత ఫైర్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిసిన నేపథ్యంలో, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. రేవంత్ రెడ్డి ప్రస్తుతం కేసీఆర్ ఫోబియాలో ఉన్నారని, ఆయనపై నిరాధార ఆరోపణలు చేస్తున్నారని ఆరోపించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులకు వడ్డీలు కడుతున్నామని చెప్పడం, వాస్తవాలను వక్రీకరించడం తప్ప మరేదీ కాదన్నారు. 2024-25 కాగ్ రిపోర్ట్ ప్రకారం, తెలంగాణ ప్రభుత్వం ఏడాదికి రూ. 22,000 కోట్ల వడ్డీలు కట్టిందని, కానీ దీనికి కారణం గత ప్రభుత్వ పాలన కాదని కవిత స్పష్టం చేశారు. తెలంగాణ ఆదాయం పడిపోవడానికి ప్రధాన కారణం "హైడ్రా" అని వ్యాఖ్యానించిన కవిత.. హైడ్రా పేరుతో రాష్ట్రంలో అరాచక పాలన నడిపిస్తున్నారని ఆరోపించారు. స్టాంప్ డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఆదాయం పూర్తిగా పడిపోవడానికి ప్రభుత్వ విధానాలే కారణమని చెప్పారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ క్షీణతకు నేటి కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాలే బాధ్యత వహించాలన్నారు. అలాగే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుపై వచ్చిన ఆరోపణలపై కూడా కవిత స్పందించారు. మాజీ సీఎం కేసీఆర్ ఈ ప్రాజెక్టు కోసం రూ. 3,890 కోట్లు ఖర్చు పెట్టారని, కానీ రేవంత్ రెడ్డి అసలు పని చేయలేదని అన్నారు. టన్నెల్లో చిక్కుకున్న 8 మంది కార్మికుల విషయంలో తగిన చర్యలు తీసుకోవాల్సిన సమయంలో సీఎం ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం దారుణమని విమర్శించారు. ఢిల్లీ వెళ్లి ప్రధాని మోదీని కలిసినప్పటికీ, ఆయన ఏ కొత్త ప్రయోజనం తెచ్చుకున్నారో తెలుపాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నాలుగు ప్రధాన ప్రాజెక్టులు రద్దయ్యాయని కవిత ఆరోపించారు. తెలంగాణ కోసం కీలకమైన అభివృద్ధి ప్రాజెక్టులు నిలిచిపోయాయని, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అనుసరిస్తున్న విధానం రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉందని విమర్శించారు. తెలంగాణ రాజకీయాల్లో కేసీఆర్ కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయని ఎమ్మెల్సీ కవిత అన్నారు. కల్వకుంట్ల కుటుంబం అంటే 'కట్టుబట్టలతో ఉన్న కుటుంబం' అని వ్యాఖ్యానించిన ఆమె, కేసీఆర్ కుటుంబాన్ని విమర్శించడం తప్ప కాంగ్రెస్ ప్రభుత్వానికి మరే లక్ష్యం లేదన్నారు. రేవంత్ రెడ్డి తన సోదరుడిని కొడంగల్ నియోజకవర్గ బాధ్యతలు చూసుకోవాలని చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు

### తెలంగాణాకు

# కేంద్రం సహకరించాలి

**రాష్ట్రానికి ఏ ప్రాజెక్టు రాకపోయినా**
**కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాలి**
**గుజరాత్లో ప్రధాని మోదీ స్టేట్మెంట్ ఉంది**
**దాని మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నాం**
**మంత్రి పొన్నం ప్రభాకర్**



తెలంగాణ బ్యూరోప్రతినిధి: పట్టభద్రులు అందరూ విధిగా ఓటు హక్కును వినియోగించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం హుస్నాబాద్ టౌన్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారని చెప్పారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న తమ నాయకుడిని బీఆర్ఎస్ పార్టీ సంప్రదించలేదని రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదని.. ప్రధాని వస్తే కేసీఆర్ కలవడంలేదని ఏదేదో చెప్పి కాలం గడిపారని చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని చాలా సార్లు కలిసి అడిగామని గుర్తుచేశారు. ఫెడరల్ సిస్టంలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృష్ట్యా రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటి వరకు మెట్రో మలిదశ , మూసీ, ఓఆర్ఓఆర్, ట్రిపుల్ ఆర్ , హైదరాబాద్ తాగునీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించామని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చల్సి ఉందని అన్నారు. కిషన్ రెడ్డి రాష్ట్రానికి నిధులు తేకపోతే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ వేరు కాదని గమనించాల్సి వస్తోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అని ముందు నుంచి చెబుతున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్గా తీసుకున్న కుల సర్వేపై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్రం ఎప్పుడైతే ఈబీసీకి సంబంధించి షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చాల్సిందేనని.. రాజకీయ కారణం చూపిస్తే సరిపోదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గుజరాత్లో ప్రధాని మోదీ స్టేట్మెంట్ ఉంది దాని మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని అన్నారు. కొంతమంది నేతలు తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ - ఇండియా అంటూ నేతలు రెచ్చగొడుతున్నాని ధ్వజమెత్తారు. తమకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. తమిళనాడులోఎన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరూ ఒక్క మాట మీదనే ఉంటారని చెప్పారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలని కోరారు. అది కేంద్ర ప్రభుత్వం బాధ్యతని.. లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మాజీ మంత్రి కేటీఆర్ మాటలు వింటే నవ్వువస్తోందని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం తాగు, సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

# తెలంగాణ రైజింగ్‌ను ఎవరూ ఆపలేరు

- హైదరాబాద్ అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోంది
- ఏడాదిలో అత్యధిక పెట్టుబడులు వచ్చాయ్
- ఉద్యోగ కల్పన లో నెంబర్ వన్ గా నిలిచాం
- హెచ్ సి ఎల్ టెక్ క్యాంపస్ ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ లో హెచ్ సీఎల్ కేఆర్ సీ క్యాంపస్ను ప్రారంభించడం సంతోషంగా ఉందని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతిరోజూ తాము బహుళజాతి సంస్థలతో కొత్త అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడమో.. పెద్ద సంస్థలు తెలంగాణకు రావడమో.. గత సంవత్సరం సంతకం చేసిన ఎంఓయూల కొత్త సౌకర్యాలను ప్రారంభించడమో జరుగుతోందని తెలిపారు. గురువారం హెచ్సిఎల్ టెక్ కొత్త క్యాంపస్ ప్రారంభోత్సవంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగించారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ నగరం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నాయన్నారు. కేవలం ఏడాది కాలంలోనే తెలంగాణకు దేశవిదేశాల నుంచి అత్యధిక పెట్టుబడులు వచ్చాయని చెప్పారు. ఉద్యోగ కల్పనలో నెంబర్ వన్ గా నిలిచామని తెలిపారు. మన దగ్గర అత్యధిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యల్ప ద్రవ్యోల్బణం ఉన్నాయని సీఎం వెల్లడించారు. తెలంగాణను వన్ ట్రిలియన్ డాలర్ల జీడీపీ రాష్ట్రంగా మారుస్తానని, తాను ముందు చెప్పినప్పుడు%ా% అది సాధ్యం కాదని కొందరు అన్నారన్నారు. రెండుసార్లు దావోస్ పర్యటనల్లో రూ.41,000 కోట్లు, రూ.1.78 లక్షల కోట్ల ఎంవోయూలపై సంతకాలు చేసుకున్న తరువాత ఇప్పుడు అది సాధ్యమని నమ్ముతున్నారని తెలిపారు. తెలంగాణ రైజింగ్ను ఎవరూ ఆపలేరని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. "మా పోటీ ముంబై, ఢిల్లీ, బెంగళూరు లేదా చెన్నైతో కాదని నేను చెప్పినప్పుడు%ా% కొంతమంది అది పెద్ద కలనే అవుతుందన్నారు. మనం ఈవీ అడాప్షన్ లో హైదరాబాద్ ను నంబర్ వన్ గా చేశాక%ా% రాష్ట్రాన్ని డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ, లైఫ్ సైన్సెస్, బయోటెక్నాలజీ, స్కిల్స్, మ్యానుఫ్యాక్చరింగ్, అగ్రి ప్రాసెసింగ్ కు హబ్ గా మారుస్తున్నాం.. ఇప్పుడు హైదరాబాద్ రైజింగ్ ఆగదు అని ప్రజలు అంటున్నారు. నేను మొదట హైదరాబాద్ రైజింగ్ అని చెప్పినప్పుడు కొందరికి అనుమానం వచ్చింది. ఇప్పుడు ప్రపంచం మొత్తం అంగీకరిస్తోంది. ప్రపంచంలోనే అతిపెద్ద లైఫ్ సైన్సెస్ కంపెనీల్లో ఒకటైన ఆమ్జెన్ ను కొద్దిరోజుల క్రితం ప్రారంభించుకున్నాం. మేం ప్రపంచంలోని అత్యుత్తమ సమావేశాలలో ఒకటైన బయో ఏషియాను నిర్వహించాం.. ఇవాళ హెచ్ సీ ఎల్ లో ఉన్నాం. గ్లోబల్ కంపెనీగా హెచ్ సీ ఎల్ టెక్ భారతదేశానికి గర్వకారణంగా నిలిచింది. ఇది 60 దేశాలలో ఆపరేట్ చేస్తోంది మరియు 2.2 లక్షల మందికి పైగా ఉద్యోగులను కలిగి ఉంది. డిజిటల్, ఇంజినీరింగ్, క్లౌడ్, ఏఐ రంగాల్లో వరల్డ్ క్లాస్ ఆఫరింగ్స్ క్రియేట్ చేస్తున్నారు. 2007లో హైదరాబాద్ వచ్చినప్పటి నుంచి అంచెలంచెలుగా హెచ్సిఎల్ పెద్ద స్థాయికి ఎదిగింది. ఇవాళ 3.2 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దాదాపు 5 వేల మందితో కేఆర్ సీలో ప్రపంచస్థాయి సదుపాయంతో హెచ్ సీఎల్ టెక్ హైదరాబాద్ లో గొప్ప పనులు చేస్తుంది." అని సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు












# వాడివేడిగా పీసీ ఘోష్ కమిషన్ విచారణ

- కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎంసీలు
- హాజరైన నల్ల వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు, హరి రామ్, సీడీఓ మాజీ సీఈ నరేందర్ రెడ్డి
- ప్రశ్నల వర్షం గుప్పించిన జస్టిస్ ఘోష్
- సమాధానాలను దాటవేసిన మాజీ ఈఎంసీలు

తెలంగాణ బ్యూరోప్రతినిధి: కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకతవకలపై జస్టిస్ పీసీ ఘోష్ జరుపుతోన్న విచారణ గురువారం కాస్తా వాడి వేడిగా సాగింది. ఈ కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎంసీలు నల్ల వెంకటేశ్వర్లు, మురళీధర్ రావు, హరి రామ్, సీడీఓ మాజీ సీఈ నరేందర్ రెడ్డి హాజరయ్యారు. తొలుత నల్ల వెంకటేశ్వర్లను కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్.. క్రాస్ ఎగ్జామిన్ చేశారు. ఆ క్రమంలో మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల లొకేషన్ ఎందుకు మార్చారంటూ ఆయన్ని పీసీ ఘోష్ ప్రశ్నించారు. దీంతో నల్లా వెంకటేశ్వర్లు స్పందిస్తూ.. గ్రావిటీ కెనాల్ పొడవు తగ్గించడం, కెపాసిటీ పెంచడం, అటవీ భూముల సేకరణ తగ్గించడం, ఎత్తిపోతలు, విద్యుత్ భారం తగ్గించడానికి బ్యారేజిల నిర్మాణ స్థలాలను మార్చినట్లు కమిషన్కు ఆయన వివరించారు. అలాగే ఎవరి సూచనల మేరకు లొకేషన్ మార్చారంటూ మరో ప్రశ్నను ఆయనకు కమిషన్ సంధించింది. సీఈ నుంచి వచ్చిన సూచనల మేరకే బ్యారేజ్ నిర్మాణ స్థలాలు మార్చినట్లు తెలిపారు. ఇక ఎవరి ఆదేశాల మేరకు బ్యారేజీలో నీరు స్టోర్ చేశారంటూ కమిషన్ ప్రశ్నించగా.. నాటి సీఎం కేసీఆర్ సూచనల మేరకే నీటిని స్టోర్ చేశామన్నారు.

అదే విధంగా పనుల ఆలస్యంగా చేసినందుకు ఏజెన్సీలకు ఎప్పుడైనా పెనాల్టీలు వేశారా? అని కమిషన్ ప్రశ్నించగా.. అలాంటి పని తాము ఎప్పుడు చేయలని కమిషన్ ఎదుట రిటైర్డ్ ఈఎన్సీ వెంకటేశ్వర్లు సమాధానమిచ్చారు. బ్యారేజ్ల నిర్మాణ సమయంలో సరిగ్గా మానిటర్ చేయలేదని ఒప్పుకుంటారా ? అన్న కమిషన్ ప్రశ్నకు .. బ్యారేజ్ నిర్మాణ సమయంలో తాను తరచూ వెళ్లేవాడినని ఆయన స్పష్టం చేశారు. మరోవైపు రిటైర్డ్ ఈఎన్సీ మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అసహనం వ్యక్తం చేశారు. ప్రాజెక్ట్ నిర్మాణం విషయంలో కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రతి ప్రశ్నకు రిటైర్డ్ ఈఎన్సీ మురళీధర్ రావు తెలియదు.. గుర్తు లేదంటూ సమాధానమిచ్చారు. దీంతో జస్టిస్ పీసీ ఘోష్ కొంత అసహనం వ్యక్తం చేస్తూ.. మీరు ఎప్పుడు విధుల నుంచి రిటైర్ అయ్యారంటూ మురళీధర్ రావును సూటిగా ప్రశ్నించారు. తాను 2024, ఫిబ్రవరిలో రిటైర్డ్ అయ్యానంటూ మురళీధర్ రావు సమాధానమిచ్చారు. దీంతో మురళీధర్ రావుపై కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ.. తాను ఇచ్చిన తీర్పులు ఇప్పటికీ తనకు గుర్తు ఉన్నాయన్నారు. మీరు అప్పుడే మరిచిపోయారా? అంటూ జస్టిస్ పీసీ ఘోష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో తాను మెమొరీ లాస్ అయినట్లు మురళీధర్ రావు సమాధాన మిచ్చారు. దీంతో పుస్తకాలు చదవితే జ్ఞాపకశక్తి పెరుగుతుందంటూ రిటైర్డ్ ఈఎన్సీ మురళీధర్ రావుకు కమిషన్ సూచించింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. లక్షల కోట్ల వ్యయంతో కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలకు కొద్ది నెలల ముందు సదరు ప్రాజెక్టోని పిల్లర్లు కుంగాయి. ఈ నేపథ్యంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో భారీగా అవినీతి చోటు చేసుకుందని.. అందుకే ఈ విధంగా కృంగిందంటూ ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు గుప్పించాయి. అయితే తాము అధికారంలోకి వస్తే.. ఈ వ్యవహారంపై విచారణ చేపడతామంటూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా హామీ ఇచ్చింది.

ఇంతలో ఎన్నికలు వచ్చాయి. తెలంగాణ ఓటరు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాడు. దీంతో రేవంత్ రెడ్డి సారథ్యంలో కూటమి ప్రభుత్వం కొలువు తీరింది. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం.. అ నాటి సంఘటనలపై విచారణకు జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలో కమిషన్ను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఆ క్రమంలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఎదుట.. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో పాలు పంచుకొన్న ఉన్నతాధికారులను విచారిస్తోంది.

Arcil

**వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్**

GSTN - 37AAKTA2811R1ZA

Registered Office: Arcil-Retail Loan Portfolio-091-A-Trust, The Ruby, 10th Floor,29 Senapati Bapat Marg, Dadar (West), Mumbai- 400028.

**ఈ కింద తెలియపరిచిన గోల్డ్ లోన్ లను ఆర్సిల్-రిటైల్ లోన్ పోర్ట్‌ఫోలియో-091-A-ట్రస్ట్ (ఆర్సిల్)కి ట్రస్టీగా వ్యవహరిస్తున్న అసెట్ రీకన్‌స్ట్రక్షన్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్‌కు అనుకూలంగా MFL ద్వారా కేటాయించబడ్డాయి. అలాగే 27.09.2023 నాటి అసైన్‌మెంట్ ఒప్పందం ప్రకారం తాకట్టు పెట్టిన బంగారాన్ని యొక్క అన్ని హక్కులు, టైటిల్ మరియు ఆసక్తి అంతర్లీన భద్రత తో కేటాయించబడ్డాయి. కింద పేర్కొన్న శాఖలలో తాకట్టు పెట్టిన బంగారు ఆభరణాల రుణాలు గడువు ముగిసిన విషయమై తెలియపరుస్తూ రిడెంప్షన్ కోసం పదేపదే నోటీసులు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు రీడీమ్ చేసుకోనందున శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్ ద్వారా వేలం వేయబడతాయని సంబంధిత అందరి సమాచారం కోసం నోటీసు ఇవ్వబడింది. ,(SAMIL) వారి ఆన్‌లైన్ వేలం ప్లాట్‌ఫారమ్ https://gold.samil.inలో 05.03.2025 మధ్యాహ్నం 12:30 నుండి 3:30 వరకు**

(ANANTPUR District) అనంతపురం-రామచంద్ర నగర్(3571)- MSL- 14535, అనంతపురం-విద్యుత్ నగర్(4011)- MAL- 10624, MSL- 34768, SRS- 568, అనంతపురం-రామ్ నగర్(2450)- MSL- 29714, SRS- 296, అనంతపురం-సప్తగిరి సర్కిల్(2451)- MSL- 31995, ధర్మవరం-RTC బస్‌టాండ్(3372)- MSL- 30249, హిందూపురం(678)- MAL- 22783, 23337, MSL- 29806, SRS- 31, 167, హిందూపురం-స్టేషన్ రోడ్(4400)- MAL- 13094, MHL- 144, MSL- 18640, 18834, కదిరి-వేమారెడ్డి సర్కిల్(4770)- SRS- 84, కదిరి(AP)(1940)- MAL- 22591, 22744, 22761, SRS- 439, కళ్యాణదుర్గం(AP)(2617)- MAL- 36895, MSL- 48313, 48591, 49553, SRS- 882, మడకశిర(AP)(4215)- MAL- 14001, 14308, పమిడి(AP)(3900)- SRS- 29, పెనుకొండ(AP)(2620)- MHL- 63, రాయదుర్గం(AP)(2326)- MAL- 16345, 16647, 18167, 18530, తాడిపత్రి-తాలూకా ఆఫీస్ రోడ్(4466)- MAL- 6960, MSL- 11403, తాడిపత్రి(AP)(1935)- MAL- 19832,

(CHITTOR District) బి.కొత్తకోట(AP)(2144)- MSL- 33112, SRS- 333, బి.కొత్తకోట - రంగసముద్రం రోడ్(5075)- MAL- 1096, చిత్తూరు-(3462)- MAL- 4751, చిత్తూరు-గిరింపేట(1840)- MHL- 703, చిత్తూరు(543)- MHL- 701, MSL- 68284, 68818, చిత్తూరు-(4034)- MSL- 8875, గంగాధర నెల్లూర్(AP)(2373)- MSL- 14142, 14945, SRS- 234, కలికిరి(AP)(3755)- SRS- 362, కుప్పమ్(AP)(1578)- MAL- 16555, MHL- 308, MSL- 57920, మదనపల్లె(1065)- MSL- 39381, నగరి(AP)(1922)- MSL- 12345, పలమనేరు-(3810)- MSL- 19930, SRS- 107, పిచ్చాటూర్(AP)(4214)- SRS- 32, పీలేరు(1586)- MAL- 12373, SRS- 333, పుంగనూరు-(4035)- MSL- 20090, SRS- 69, 250, రాయచోటి 2(4222)- MAL- 11346, 11754, రాయచోటి(AP)(2320)- MAL- 21214, 22344, MHL- 158, MSL- 39451, రేణిగుంట(AP)(2539)- MSL- 11400, శ్రీకాళహస్తి - పానగల్(3420)- MSL- 7824, తిరుపతి-ఎయిర్ బైపాస్ రోడ్(2070)- SRS- 185, తిరుపతి 1(717)- MSL- 26167, తిరుపతి-బైరాగి పట్టెడ(4387)- MAL- 7337, తిరుపతి-పద్మావతిపురం(1646)- MSL- 19538, 19583, SRS- 247, వెంకటగిరికోట(1995)- MAL- 20326, MHL- 418, MSL- 36382, వాయల్పాడు(AP)(3981)- MSL- 15371, SRS- 197, 237,

(CUDDAPAH District) బద్వేల్(AP)(2911)- MAL- 10048, మైదుకూరు(AP)(2322)- MSL- 13869, పోరుమామిళ్ల(AP)(3188)- MAL- 8720, MSL- 11939, SRS- 176, ప్రొద్దుటూరు-గాంధీ రోడ్డు(4307)- MAL- 7423, SRS- 27, ప్రొద్దుటూరు(AP)(1698)- MAL- 10588, పులివెందుల(AP)(1992)- MAL- 14486, MSL- 22216, కోడూరు(AP)(1832)- MSL- 17813, T. సుండుపల్లి(AP)(3532)- MAL- 11188, MSL- 20426, యర్రగుంట్ల(AP)(4070)- MHL- 184, MSL- 14048, 14290,

(EAST GODAVARI District) అమలాపురం(722)- MSL- 36627, SRS- 414, అన్నవరం(AP)(3652)- MSL- 12034, దేవి చౌక్ - రాజమండ్రి(911)- MHL- 373, గోకవరం(AP)(2226)- MAL- 23713, గొల్లలమామిడాడ(AP)(3754)- MHL- 165, గొల్లప్రోలు(AP)(3512)- MSL- 9427, కాకినాడ-కల్పనా సెంటర్(5096)- MSL- 348, కాకినాడ-వెంకట్ నగర్(3663)- MSL- 10386, కాకినాడ(690)- MAL- 7138, కాకినాడ-సర్పవరం(887)- SRS- 64, కోరుకొండ(AP)(3417)- MAL- 19416, కొత్తపేట(AP)(1953)- MAL- 13280, మలికిపురం(AP)(1945)- MAL- 21039, MSL- 46235, 46237, SRS- 375, మామిడికుదురు(AP)(4772)- MAL- 3032, మండపేట(842)- MAL- 15017, 16454, ముమ్మిడివరం(AP)(3416)- MAL- 9620, రాజమహేంద్రవరం-మోరంపూడి జంక్షన్(3263)- MSL- 16231, రాజమహేంద్రవరం-RTC కాంప్లెక్స్ రోడ్(3303)- MAL- 6486, MSL- 13626, రాజమహేంద్రవరం-సీతంపేట(3510)- MAL- 5450, రాజనగరం(AP)(3040)- MSL- 15816, 16103, రామచంద్రపురం(1040)- MAL- 22714, 24230, MSL- 38379, సామర్లకోట(AP)(2248)- MAL- 5842, 5881, SRS- 223, తాటిపాక(AP)(2483)- MAL- 16496, ఏలేశ్వరం(AP)(2105)- MAL- 15253, MSL- 21284,

(GUNTUR District) అమరావతి(AP)(4548)- MSL- 6090, 6091, చెరుకుపల్లి(AP)(3353)- MAL- 12681, 13100, MSL- 17755, SRS- 81, దాచేపల్లి(AP)(4640)- MAL- 2416, గుంటూరు-బృందావన్ గార్డెన్స్(4063)- MAL- 3670, MSL- 11456, గుంటూరు-కొత్తపేట్(3398)- SRS- 104, గుంటూరు-నెహ్రూ నగర్(AP)(3998)- MAL- 8737, SRS- 1, గుంటూరు-ఏటుకూరు రోడ్డు(637)- SRS- 7, గుంటూరు-పట్టాభిపురం(2014)- MAL- 5195, కారంపూడి(AP)(5093)- MSL- 527, మాచెర్ల(AP)(3561)- MAL- 6347, MHL- 490, MSL- 17870, SRS- 238, మంగళగిరి(AP)(2366)- MAL- 9816, MSL- 29505, నరసరావుపేట(734)- MSL- 17310, 17333, SRS- 265, ఫిరంగిపురం(AP)(2654)- MAL- 10707, పిడుగురాళ్ల(1981)- MSL- 16616, 16679, పొన్నూరు(816)- MAL- 12830, MSL- 28792, 29009, 29020, సత్తెనపల్లి(714)- MSL- 19635, SRS- 108, తాడేపల్లి(AP)(5110)- MSL- 575, తెనాలి - ప్రకాశం రోడ్(1801)- MAL- 5052, MHL- 19, SRS- 293, తెనాలి(528)- MAL- 8494, వినుకొండ(1009)- MSL- 17464,

(KRISHNA District) భవానీపురం-హైదరాబాద్ రోడ్(4150)- MSL- 8953, 8987, గంపలగూడెం(AP)(4846)- MHL- 239, MSL- 2426, 2675, 2824, 3112, గన్నవరం (కృష్ణా జిల్లా)(AP)(3846)- MAL- 5340, MSL- 15650, గుడివాడ(711)- MAL- 3164, MSL- 13137, గుడివాడ-ఏలూరు రోడ్డు(2321)- SRS- 151, గుంటూరు-కొరిటిపాడు మార్కెట్ సెంటర్(1584)- MAL- 8159, హనుమాన్ జంక్షన్(AP)(1514)- MSL- 20162, SRS- 35, 267, ఇబ్రహీంపట్నం(AP)(2048)- MAL- 10140, జగ్గయ్యపేట(1023)- MSL- 9594, SRS- 218, కలిదిండి(AP)(3413)- MAL- 3758, కంకిపాడు(AP)(4752)- SRS- 137, మైలవరం(AP)(2286)- SRS- 189, నూజివీడు(1173)- MSL- 13339, పెడన(AP)(3280)- MSL- 14223, పోరంకి(AP)(5035)- MSL- 1882, తిరువూరు(1352)- MHL- 402, MSL- 12977, విజయవాడ-కేదారేశ్వరపేట(3829)- MAL- 8569, 8853, MSL- 26024, SRS- 345, విజయవాడ-కృష్ణలంక(3667)- MAL- 9841, MSL- 23527, SRS- 125, విజయవాడ-బెంజ్ సర్కిల్(2007)- MSL- 26952, 27746, 27780, SRS- 524, విజయవాడ - M G రోడ్(1647)- MHL- 579, విజయవాడ -సత్యనారాయణపురం(1892)- SRS- 399, గవర్నర్ పేట(667)- MSL- 46890, విజయవాడ-భవానీపురం(751)- MSL- 46825, 47399, విజయవాడ-గురునానక్ నగర్(2770)- MSL- 9964, విజయవాడ-మారుతీ నగర్(2215)- MSL- 33927, 33951, విజయవాడ-పటమట(1044)- BTN- 14, MAL- 8159, విజయవాడ-రామవరప్పాడు(1454)- MAL- 8924, 9268, విజయవాడ - సింగ్ నగర్(1744)- MAL- 15246, MSL- 42744, 43377,

(KURNOOL District) బనగానపల్లి(AP)(3542)- MAL- 6911, MSL- 11764, బేతంచెర్ల(AP)(3701)- MAL- 14316, MSL- 16685, 16686, ధర్మవరం(AP)(2202)- SRS- 278, గూటి(AP)(2437)- MAL- 11116, గుంతకల్(AP)(1752)- MAL- 14381, 15406, 15469, 15581, MSL- 34234, కల్లూర్(AP)(2694)- MAL- 9850, MSL- 14781, 14782, 14805, 14839, కోడుమూర్(AP)(2801)- MAL- 8912, MSL- 10634, కర్నూలు-వెంకటరమణ కాలనీ(3640)- MSL- 15572, SRS- 216, కర్నూలు(706)- MSL- 63677, 63678, 63980, కర్నూలు-(2352)- MAL- 9786, MSL- 27044, 27091, SRS- 200, నందికొట్కూరు(AP)(2619)- MAL- 14427, నంద్యాల-బైర్మల్ స్ట్రీట్(3659)- MSL- 11076, 11090, నంద్యాల(688)- MSL- 53830, నంద్యాల-సంజీవ్ నగర్(2302)- MAL- 8306, SRS- 96, ఒంగోలు-కర్నూల్ రోడ్(2104)- SRS- 132, 167, పేపుల్లీ(3971)- MHL- 180, MSL- 9961, శ్రీనగర్ కాలనీ(AP)(4717)- MAL- 1967, వెల్దుర్తి(AP)(3456)- MSL- 11469, SRS- 271, 272, యెమ్మిగనూరు(AP)(2024)- SRS- 422,

(NELLORE District) ఆత్మకూరు-లక్ష్మణరామ పల్లి(3423)- MSL- 12802, బుచ్చిరెడ్డిపాలెం(AP)(2369)- MHL- 630, SRS- 179, ఇందుకూరుపేట(AP)(5136)- MAL- 428, కలిగిరి(AP)(5065)- MSL- 714, కావలి(741)- MSL- 32378, కొండాపి(AP)(5008)- MSL- 2150, నాయుడుపేట(AP)(1603)- MAL- 9791, నెల్లూరు-చిన్న బజార్(3534)- SRS- 64, నెల్లూరు(597)- MAL- 10038, 10391, MSL- 52323, SRS- 396, నెల్లూరు-కోట(2317)- MSL- 30448, 30877, నెల్లూరు-రామలింగ పురం(2230)- MAL- 9278, నెల్లూరు-వేదాయపాలెం(1548)- MSL- 46090, పొదలకూరు(AP)(2342)- MAL- 9558, సూళ్లూరుపేట(AP)(1805)- MAL- 22760, MSL- 39005, SRS- 478, 751, వెంకటగిరి(AP)(2216)- MAL- 15982, 16745, 16946, వింజమూరు(AP)(3606)- MSL- 4866,

(PRAKASAM District) అద్దంకి(AP)(2471)- MAL- 18509, చీమకుర్తి(AP)(3961)- MAL- 10139, 10701, చీరాల(713)- MSL- 39338, కంభం(AP)(3785)- MSL- 18545, గిద్దలూరు(AP)(2077)- MAL- 7735, MSL- 19037, SRS- 115, ఇంకొల్లు(AP)(4957)- MSL- 2384, కందుకూర్(805)- MAL- 13666, MSL- 29769, మార్కాపురం మండలం(744)- MAL- 12254, 13932, 13982, MSL- 35332, 36354, ఒంగోలు(598)- MSL- 80501, SRS- 301, సింగరాయకొండ(AP)(3328)- MSL- 21735,

(SRIKAKULAM District) పాలకొండ(AP)(3201)- MAL- 9891, 9928, పలాస-కాశీబుగ్గ(1741)- MAL- 10211, MHL- 199, పొందూరు(AP)(4745)- MAL- 2602, MSL- 4214, రాజాం(AP)(1568)- MSL- 15981, రణస్థలం(AP)(3422)- MAL- 10858, MSL- 19041, సోంపేట(AP)(2486)- MAL- 11603, MSL- 8287, SRS- 51, 109, 111, 112, 200, శ్రీకాకుళం(1335)- MSL- 25736, 25992, SRS- 301, శ్రీకాకుళం-డే నైట్ జంక్షన్(2512)- MAL- 6277, 6412, MSL- 14164, SRS- 237, శ్రీకాకుళం-GT రోడ్(2434)- MAL- 5918, MDL- 310, MSL- 14276, 14477, 14592, 14603, టెక్కలి(AP)(3356)- MAL- 4320, 4557, 4568, 4766, MSL- 8461, SRS- 114,

(VISHAKAPATNAM District) అనకాపల్లి(825)- MAL- 10159, MSL- 30783, 30967, అనకాపల్లి-గుల్లపల్లివారి వీధి(2149)- MSL- 16113, SRS- 273, 299, అచ్యుతాపురం(AP)(4744)- MSL- 7467, 7480, చోడవరం(1529)- MSL- 19961, 19969, SRS- 94, దాబా గార్డెన్స్-విశాఖపట్నం(818)- MAL- 7975, MSL- 39438, SRS- 349, గాజువాక-కణితి రోడ్(4457)- MSL- 14914, మాకవరపాలెం(AP)(4668)- MSL- 3316, నక్కపల్లి(AP)(3470)- MSL- 17956, 18064, నర్సీపట్నం(821)- MAL- 12511, MSL- 31941, 32257, 32272, నర్సీపట్నం-ABID సెంటర్(2143)- MAL- 11308, MHL- 449, MSL- 14287, SRS- 34, 222, పెందుర్తి(AP)(1604)- MSL- 25024, SRS- 515, రావికమతం(AP)(4700)- MBL- 618, MHL- 141, MSL- 2622, 2712, సబ్బవరం(AP)(4458)- MAL- 8628, MDL- 121, సుజాత నగర్(AP)(3851)- MAL- 6974, తగరపువలస(830)- MAL- 15289, MHL- 556, 792, MSL- 37106, 37359, 37437, 37479, SRS- 45, విశాఖపట్నం-ద్వారకా నగర్(558)- SRS- 76, విశాఖపట్నం-గాజువాక(594)- MAL- 14616, 15171, 15178, 15513, MSL- 81932, 83130, 83671, SRS- 90, విశాఖపట్నం-కంచరపాలెం(815)- MAL- 7544, MHL- 766, 1048, MSL- 41947, విశాఖపట్నం-నాడ్ కోతా రోడ్(1852)- MSL- 20425, SRS- 451, విశాఖపట్నం-శంకరమఠం రోడ్(3999)- SRS- 330, విశాఖపట్నం-మధురవాడ(1907)- MAL- 10354, MSL- 23158, SRS- 379, విశాఖపట్నం-చిన్న వాల్తేర్(3139)- MAL- 5760, MSL- 20411, SRS- 293, విశాఖపట్నం-హెచ్ బి కాలనీ(3103)- MAL- 6015, 6490, 6596, MSL- 21049, విశాఖపట్నం-జగదాంబ సెంటర్(3362)- MAL- 3205, విశాఖపట్నం-మాధవధార(3543)- MSL- 19523, SRS- 46, 193, 201, విశాఖపట్నం-పెదగంట్యాడ(3370)- MAL- 10199, 11082, MSL- 29944, 29963, 30322, విశాఖపట్నం-సీతమ్మధార(3071)- MHL- 357, MSL- 17611, 17617, 17622, విశాఖపట్నం-సింహాచలం రోడ్(3228)- MAL- 5375, 5698, 5709, MHL- 784, MSL- 17384, SRS- 32, 202, విశాఖపట్నం-కూర్మన్నపాలెం(1704)- MAL- 10190, 10848, 10978, MSL- 45623, 45929, 45995, 46144, SRS- 120, విశాఖపట్నం(1818)- MAL- 10882, 10932, 11023, SRS- 116, విశాఖపట్నం-అక్కయ్యపాలెం(1489)- MHL- 690, SRS- 424, విశాఖపట్నం-మద్దిలపాలెం(2412)- MHL- 610, 812, MSL- 25689, 25778, 25980, 26070, SRS- 332, విశాఖపట్నం-పెదద వాల్తేర్(1644)- MDL- 342, SRS- 175, 431, విశాఖపట్నం-ఎంవీపీ కాలనీ(1342)- MHL- 465, SRS- 75, 469, విశాఖపట్నం-టౌన్ కోతా రోడ్(1463)- SRS- 210, 223, 240, ఎలమంచిలి(AP)(1790)- MAL- 13833, 14802, MSL- 26058, SRS- 434, 472,

(VIZIANAGARAM District) బొబ్బిలి(1503)- MAL- 5753, 5822, MHL- 88, MSL- 12924, చీపురుపల్లి(AP)(3229)- MAL- 7495, SRS- 120, గజపతినగరం(AP)(3556)- MDL- 87, MSL- 11529, జామి(AP)(4971)- MSL- 2440, కొత్తవలస(AP)(2313)- MSL- 17962, WBP- 260, నెల్లిమర్ల(AP)(5134)- MSL- 406, పార్వతీపురం(1380)- MAL- 7639, SRS- 273, సాలూరు(AP)(1583)- MAL- 8408, SRS- 268, శృంగవరపు కోట(1449)- MAL- 12415, 12497, MHL- 596, MSL- 21519, విజయనగరం-కోట(1997)- MHL- 569, MSL- 19183,

(WEST GODAVARI District) ఆకివీడు(AP)(1771)- MAL- 7214, అత్తిలి(AP)(2739)- MHL- 375, భీమవరం(622)- MHL- 299, MSL- 35860, చింతలపూడి(AP)(4210)- MAL- 9273, దేవరపల్లి(AP)(3523)- MSL- 14682, ధర్మాజీ గూడెం(AP)(3874)- MAL- 13168, జంగారెడ్డిగూడెం(851)- MAL- 17469, MSL- 54941, కొవ్వూరు(AP)(4659)- MHL- 398, SRS- 70, కొయ్యలగూడెం(AP)(1786)- MSL- 31979, నారాయణపురం(AP)(2863)- MAL- 12966, 13520, MSL- 19547, పాలకొల్ - ప్రధాన రహదారి(3415)- MSL- 14391, పెనుగొండ(AP)(2791)- MAL- 11649, తడికలపూడి(AP)(3936)- MAL- 9391, 9702, MSL- 11635, తణుకు(786)- MAL- 6534,

**ఏదేని కారణము వలన 05.03.2025 న వేలం పూర్తి కానట్లయితే, తదుపరి నోటీసు లేకుండా అదే నిబంధనలు మరియు షరతులపై 7 పని దినాలలోపు తిరిగి వేలం వేయబడుతుంది. మరింత సమాచారం కోసం, నిబంధనలు & షరతులు మరియు వేలంలో పాల్గొనడానికి నమోదు చేసుకోవడం కోసం, ఆసక్తిగల కొనుగోలుదారులు వెబ్‌సైట్‌కి లాగిన్ చేయవచ్చు లేదా వేలం పోర్టల్‌ను సంప్రదించవచ్చు.**
**గమనిక: వినియోగదారులు బంగారు ఆభరణాలను వేలం తేదీ 28.02.2025లోపు విడుదల చేయవచ్చు**

Place : ANDHRA PRADESH
Date : 28.02.2025

For ARCIL,
Shriram Auto mall India Ltd.,
Board approved Auctioneer

సుస్థిర ఆర్థిక వ్యవస్థ గ్లోబల్ ఎకానమీలో విప్లవాత్మక మార్పులు తెచ్చింది. పర్యావరణం, సామాజిక బాధ్యత, పాలన ఎన్విరాన్ మెంటల్,సోషల్, గవర్నెన్స్ (ఈ.ఎస్. జీ.) ప్రమాణాలను ఆర్థిక నిర్ణయాలలో భాగం చేసుకోవడం ద్వారా, పెట్టుబడిదారులు, కార్పొరేట్ సంస్థలు, ప్రభుత్వాలు నూతన మార్గాల్లో అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంటున్నారు. వాతావరణ మార్పులు, సామాజిక అసమానతలు, సంస్థాగత బాధ్యతల వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని ఈ కొత్త ఆర్థిక ధోరణి ముందుకు సాగుతోంది.
ప్రపంచవ్యాప్తంగా సుస్థిర ఆర్థిక మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది.గ్లోబల్ సస్టైనబుల్ ఇన్వెస్ట్ మెంట్ ఎలయన్స్ (జీఎస్ ఐఎ) ప్రకారం, 2023 నాటికి ఈఎస్ జీ సంబంధిత పెట్టుబడుల క్రింద ఉన్న మొత్తం ఆస్తులు %వి%30 ట్రిలియన్ దాటాయి. యూరోప్లో (ఈఎస్ జీ) పెట్టుబడులు మొత్తం ఆర్థిక పెట్టుబడుల్లో 50 శాతం అధికంగా ఉన్నాయి. అమెరికాలో 2023లో సుస్థిర నిధుల పెట్టుబడులు 42 శాతం పెరిగాయి. ఆసియాలో కూడా జపాన్, చైనా వంటి దేశాలు గ్రీన్ ఫైనాన్సుకు ప్రాధాన్యం ఇస్తున్నాయి. సుస్థిర ఆర్థిక వ్యవస్థలో ముఖ్యమైన కొత్త ధోరణుల్లో గ్రీన్ బాండ్లు మరియు సుస్థిరత-సంబంధిత రుణాలు (సస్టైనబిలిటీ-లింక్డ్ లోన్స్) (ఎస్.ఎల్.ఎల్.ఎస్.) ఉన్నాయి. 2023లో గ్రీన్ బాండ్ల ద్వారా 500 బిలియన్ పైగా

## "సుస్థిర ఆర్థిక వ్యాపారం: వాణిజ్యంలో హరిత విప్లవం

నిధులు సమకూరాయి. పునరుత్పాదక శక్తి, హరిత రవాణా, సుస్థిర మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల కోసం కంపెనీలు, ప్రభుత్వాలు వీటిని ఉపయోగించుకుంటున్నాయి. ఈసీజీ లక్ష్యాలను చేరుకున్న సంస్థలకు తక్కువ వడ్డీ రేటుతో రుణాలు మంజూరు చేయడం ద్వారా (ఎస్.ఎల్.ఎల్.ఎస్.) ప్రాచుర్యం పొందుతున్నాయి.
ఇన్వెస్టర్లు సుస్థిర ఆర్థిక వ్యవస్థను వేగంగా స్వీకరిస్తున్నారు.బ్లాక్ రాక్,వాన్ గార్డ్ వంటి పెట్టుబడి సంస్థలు ఈఎస్ జీ ప్రమాణాలను తమ పెట్టుబడుల్లో అనుసరిస్తున్నాయి.బ్లక్ రాక్ సంస్థ 2030 నాటికి సుస్థిర పెట్టుబడులను 1 ట్రిలియన్ కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. పింఛన్ ఫండ్స్, ఇన్సూరెన్స్ కంపెనీలు, ప్రభుత్వ పెట్టుబడి ఫండ్లు కూడా ఈఎస్ జీ ప్రమాణాలను అనుసరిస్తూ తమ పెట్టుబడులను పునర్వ్యవస్థీకరిస్తున్నాయి.
ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఈఎస్ జీ పెట్టుబడులపై నిబంధనలను కఠినతరం చేస్తున్నాయి. యూరోపియన్ యూనియన్ ప్రకటించిన సస్టైనబుల్ ఫైనాన్స్ డిస్ క్లోజర్ రెగ్యులేషన్ (ఎస్.ఎఫ్.డీ.ఆర్) ప్రకారం, అన్ని ఆర్థిక సంస్థలు తమ ఈఎస్ జీ పెట్టుబడుల ప్రభావాన్ని వెల్లడించాల్సిందే. అమెరికా సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ కమిషన్(ఎస్.ఈ.సీ.)(ఈఎస్ జీ) నివేదికల నిబంధనలను మరింత కఠినతరం చేస్తోంది. భారత్, చైనా, కెనడా వంటి దేశాలు కూడా గ్రీన్ ఫైనాన్సును ప్రోత్సహించేందుకు కొత్త విధానాలను రూపొందిస్తున్నాయి.
సాంకేతికత సుస్థిర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), బిగ్ డేటా అనలిటిక్స్ వంటి పద్ధతులు ఈ.ఎస్.జీ. పెట్టు బడుల మూల్యాంకనాన్ని మరింత మెరుగుపరుస్తున్నాయి. బ్లాక్చెయిన్ సాంకేతికత ద్వారా ఈ.ఎస్.జీ. నివేదికల్లో పారదర్శకత పెరుగుతోంది. ఫిన్టెక్ కంపెనీలు ప్రత్యేకంగా పెట్టుబడుల కోసం డిజిటల్ ప్లాట్ఫారమ్లను అభివృద్ధి చేస్తున్నాయి.
ఈ వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగంలో కొన్ని సవాళ్లు ఉన్నాయి. గ్రీన్వాషింగ్ సమస్య గణనీయంగా పెరుగుతోంది, అంటే కొన్ని కంపెనీలు తమ ఈఎస్ జీ పమాణాలను అతిప్రచారం చేస్తున్నాయి. దీన్ని నియంత్రించేం దుకు కఠినమైన నిబంధనలు, మూడో పక్ష ఆడిట్లు అవసరం. మరోవైపు, ఈఎస్ జీ ప్రమాణాల్లో ఏకరీతి (యూనిఫార్మిటీ) లేమి ఉండటం తో సంస్థలు తమ పెట్టుబడుల ప్రభావాన్ని సరైన విధంగా అంచనా వేయలేకపోతున్నాయి. భవిష్యత్తులో సుస్థిర ఆర్థిక వ్యవస్థ మరింత బలపడే అవకాశాలు ఉన్నాయి. పారిస్ ఒప్పందం , ఐక్యరాజ్యసమితి సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు వంటి అంతర్జాతీయ ఒప్పందాలు గ్రీన్ ఫైనాన్సును వేగంగా ముందుకు తీసుకెళ్తున్నాయి. కార్బన్ మార్కెట్లు విస్తరిస్తుండటం, ప్రకృతి ఆధారిత ఆర్థిక పరిష్కారాలు పెరుగడం, ఇంపాక్ట్ ఇన్వెస్టింగ్ పుంజుకోవడం తదితర అంశాలు రాబోయే దశాబ్దంలో కీలకంగా మారబోతున్నాయి. సుస్థిరత ఒక్క మానవ బాధ్యత మాత్రమే కాదు, అది ఆర్థికంగా కూడా అత్యవసరం. కంపెనీలు, పెట్టుబడిదారులు దీన్ని అర్థం చేసుకుంటున్న క్రమంలో, సుస్థిర ఆర్థిక వ్యవస్థ కేవలం ఒక ట్రెండ్ కాదు - అది వాణిజ్య భవిష్యత్తు!

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaedittpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# తెలుగు కంపల్సరీ సబ్జెక్ట్ చేయడం ఎవరికి మేలు?




- గతంలో చట్టాలు చేసినా అమలులో విఫలమైన ప్రభుత్వాలు
- విద్యా విధానంలో మాతృభాషను తప్పనిసరి చేస్తున్న రాష్ట్రాలు
- ప్రపంచీకరణ నేపథ్యంలో ఇది ఎంత వరకు న్యాయసంగతం
- మల్టీలింగ్వల్‌అ లవర్చుకోవడానికి మాతృభాష బలమైన పునాదే
- హిందీ భాషా విధానాలపై దక్షిణాది రాష్ట్రాల వ్యతిరేకత చారిత్రాత్మకం

**తేజస్వి**
**హైదరాబాద్**

ఇప్పుడు తెలంగాణలో అన్ని స్కూళ్ళలో తప్పకుండా తెలుగు ఒక తప్పనిసరి సబ్జెక్ట్ గా ఉండాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. 2025-26 విద్యా సంవత్సరంలో తొమ్మిదవ తరగతికి, 2026-27 విద్యాసంవత్సరం నుండి పదవ తరగతికి అమలు చేయాలని విద్యా శాఖ ఉత్తరువులు జారీ చేసింది. గత ప్రభుత్వం కూడా ఈ విషయంలో చట్టం తీసుకువచ్చినప్పటికీ కొన్ని కారణాల వల్ల అమలు చేయలేకపోయింది . ఈ నేపథ్యంలో ఈ నిర్ణయ ప్రభావం తెలంగాణ విద్యా వ్యవస్థపై, విద్యార్థులపై ఎలా ఉండబోతుంది? తెలంగాణలో తెలుగు నేషనలిజం అంకురించబోతుందా?
ఇప్పటి గ్లోబల్ యుగంలో విద్యా విధానానికి సంబంధించి అనేక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా భాషా విధానం విషయంలో వివాదాలు, చర్చలు పెరుగుతున్నాయి. ఈ సందర్భంలో, స్థానిక భాషను లేదా మాతృభాషను బలంగా అభివృద్ధి చేయాలనే ఉద్దేశంతో కొన్ని దేశాలు, రాష్ట్రాలు తమ విద్యా విధానంలో మాతృభాషను తప్పనిసరి విషయంగా తీసుకురావడాన్ని చూస్తున్నాం. అయితే, ఇది ఎంత వరకు న్యాయసంగతమని, ప్రత్యేకంగా ప్రపంచీకరణ నేపథ్యంలో దీని ప్రాముఖ్యతను అర్థం చేసుకోవాలి.
భాష అనేది ఒక సమాజం యొక్క మూలాధారం. మాతృభాష మన భావోద్వేగాలను వ్యక్తీకరించడానికి, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించడానికి అత్యంత కీలకమైన సాధనం
. విద్యా వ్యవస్థలో మాతృభాషను సమగ్రంగా ప్రోత్సహించడం అనేది పిల్లల బోధనా విధానానికి, వారి సామర్థ్యాభివృద్ధికి సహాయపడుతుంది. ప్రపంచీకరణ నేపథ్యంలో మాతృభాష ప్రాముఖ్యత తగ్గిపోవడం, స్థానిక భాషలు నశించిపోవడం వంటి ప్రమాదాల నుంచి భాషలను కాపాడేందుకు కొన్ని ప్రభుత్వాలు చర్యలు తీసుకుంటున్నాయి.
మాతృభాషలో విద్యను ప్రోత్సహించడం వల్ల పిల్లలలో స్వరాష్ట్ర భావన పెరుగుతుంది. వారి ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవభావం పెరుగుతుంది. శాస్త్రీయంగా పరిశీలించినప్పుడు, పిల్లలు తమ మాతృభాషలోనే వేగంగా నేర్చుకుంటారు. భావప్రకటన, సృజనాత్మకత, మేధస్సు వికాసానికి మాతృభాష ఉపయోగపడుతుంది. ప్రపంచీకరణ ప్రభావంతో చిన్న భాషలు మాయమవుతున్నాయి. ఒకసారి భాష నశిస్తే, దాని ద్వారా వ్యక్తమయ్యే సంస్కృతి, జీవన విధానం కూడా అంతరించిపోతాయి. స్థానిక భాషలను ప్రోత్సహించడం వల్ల ప్రాంతీయ ఐక్యత బలపడుతుంది. దేశంలోని ప్రజలకు ఒకరికొకరు దగ్గరవ్వడానికి భాష సహాయపడుతుంది. మాతృభాషను నేర్చుకోవడం వల్ల, విద్యార్థులు ఎక్కువ భాషలు నేర్చుకునే సామర్థ్యం పెరుగుతుంది. మల్టీలింగ్వల్ అవతారాన్ని అలవర్చుకోవడానికి మాతృభాష బలమైన పునాది అవుతుంది.ఇవన్ని కూడా మాతృభాషను ఒకటి నుండి పదవ తరగతి వరకు ఒక తప్పనిసరి సబ్జెక్ట్ గా పెడితే వారిలో వచ్చే ఒక పరిణామ క్రమంగా అనుకోవచ్చు.
అయితే, మాతృభాషను తప్పనిసరి చేయడంపై కొందరు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా గ్లోబల్ యుగంలో, ఇంగ్లీష్ వంటి అంతర్జాతీయ భాషల ప్రాముఖ్యత పెరుగుతున్నందున విద్యార్థులకు మరింత స్వేచ్ఛ ఇవ్వాలనే వాదన ఉంది. ప్రస్తుతం అధిక శాతం ఉపాధి అవకాశాలు అంతర్జాతీయ భాషల్లోనే లభిస్తున్నాయి. విద్యార్థులకు ఇంగ్లీష్, స్పానిష్, ఫ్రెంచ్ వంటి భాషలు నేర్చుకునే అవకాశాన్ని కల్పించకపోతే, వారు ప్రపంచ పోటీకి సిద్ధం కాలేరని అభిప్రాయాలు ఉన్నాయి. ఇప్పటికే విద్యార్థులు భిన్నమైన సబ్జెక్టులను అభ్యసిస్తున్నారు. మాతృభాషను తప్పనిసరి చేయడం వల్ల, విద్యార్థులపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉంది. కొన్ని ప్రాంతాల్లో విద్యార్థుల మాతృభాష వేరు కావచ్చు. అందువల్ల, ఒకే భాషను అన్నింటికీ తప్పనిసరి చేయడం సమర్థనీయమా? అనే ప్రశ్న తలెత్తుతుంది. విద్యా వ్యవస్థలో మాతృభాషను బలపరచడం కోసం అదనపు సౌకర్యాలు, బోధనా సిబ్బంది అవసరం ఉంటుంది. చాలా రాష్ట్రాలు దీనికి తగిన మౌలిక వసతులు కలిగి ఉండకపోవచ్చు.
మన పొరుగు రాష్ట్రం తమిళనాడు విషయానికి వస్తే అక్కడ తమిళ్ ఫస్ట్ తో మొదలై తర్వాత హిందీని కూడా వ్యతిరేకించే వరకు వెళ్ళింది. కేంద్ర ప్రభుత్వ హిందీ విధానాలను వ్యతిరేకిస్తూ, తమ ప్రాంతీయ భాష మరియు సంస్కృతిని కాపాడుకోవడానికి రెండు భాషల విధానాన్ని అనుసరిస్తోంది. ఇది హిందీని తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తూ, తమిళ్ మరియు ఇంగ్లీష్ భాషలను మాత్రమే బోధిస్తోంది. మిళనాడు రాష్ట్రంలో హిందీ భాషా విధానాలపై వ్యతిరేకత చారిత్రాత్మకంగా ఉంది. 1937లో, మద్రాస్ ప్రెసిడెన్సీలో హిందీని తప్పనిసరి చేయడం ప్రారంభమైంది, ఇది తమిళ ప్రజల్లో తీవ్ర వ్యతిరేకతకు దారితీసింది. ఈ వ్యతిరేకత 1965లో మరింత పెరిగింది, హిందీని అధికారిక భాషగా ప్రకటించేందుకు కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రయత్నాలకు ప్రతిస్పందనగా పెద్ద ఎత్తున ఆందోళనలు జరిగాయి. ఈ ఆందోళనల ఫలితంగా, తమిళనాడు ప్రభుత్వం రెండు భాషల విధానాన్ని (తమిళ్ మరియు ఇంగ్లీష్) అమలు చేసింది, ఇది ఇప్పటికీ కొనసాగుతోంది. తమిళనాడు ప్రభుత్వం మూడు భాషల విధానాన్ని నిరాకరిస్తూ, తమ రాష్ట్రంలో హిందీని తప్పనిసరి చేయడాన్ని వ్యతిరేకిస్తోంది. 2020లో, నూతన జాతీయ విద్యా విధానంలో ప్రతిపాదించిన మూడు భాషల విధానాన్ని తమిళనాడు ప్రభుత్వం తిరస్కరించింది, తమ రాష్ట్రంలో రెండు భాషల విధానాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేసింది.
ఇక తెలంగాణలో తెలుగును తప్పనిసరి సబ్జెక్ట్ గా చేయడం అన్నది తెలుగుకి కూడా అంత స్థాయి గౌరవాన్ని ఇచ్చేలా చేస్తుందో లేదో తెలియాలంటే వేచి చూడాల్సిందే. ఇంకో కోణం నుండి గమనిస్తే తల్లిదండ్రులు కూడా ఇప్పుడు తమ పిల్లల ఉద్యోగ భవిష్యత్తును, విదేశచదువులను దృష్టిలో ఉంచుకుని ఇంగ్లీష్ కి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలంటే నేటి పరిస్థితుల్లో ఆంగ్లం తప్పనిసరి. కొంత తెలుగు వాతావరణంలో జీవించడానికి,అవసరాల నేపథ్యంలో తెలుగు పట్ల ప్రాథమిక అవగాహన ఉంటే పర్లేదు కానీ,తెలుగు ద్వారా ఉద్యోగ భవిష్యత్తు మెరుగు పడే అవకాశాలు మాత్రం తక్కువే. ఈ నేపథ్యంలో తెలంగాణలో ఈ మొదటి అడుగు చివరకు ఎలా పరిణమిస్తుందో చూద్దాం!

# నిర్బంధ ఓటింగ్ విధానంతోనే ప్రజాస్వామ్యం వర్ధిల్లుతుంది

- రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కు
- ఓటు తూటా కంటే గొప్పది. వజ్రాయుధం లాంటిది
- ఓటు హక్కుపై విస్తృత ప్రచారంచెయ్యాలి
- కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి
- లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో 3 వవంతు ఓటర్లు పోలింగుకు దూరం



**నేదునూరి కనకయ్య**
**హైదరాబాద్**

భిన్నత్వంలో ఏకత్వం కలిగిన భారత ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రపంచానికే ఆదర్శం. ప్రజాస్వామ్యానికి మూల స్తంభం ఎన్నికల వ్యవస్థ భారత రాజ్యాంగం 326 ఆర్టికల్ ద్వారా కుల మత ప్రాంత లింగ జాతి బాషా అనే భేదం లేకుండా అక్షరాస్యులకు నిరక్షరాస్యులకు 18 సంవత్సరాల వయస్సు నిండిన భారత జాతీయ పౌరులకు వయోజన ఓటు హక్కును కల్పించింది.ప్రపంచ రాజకీయ చరిత్రలో గొప్ప విప్లవాత్మకమైన మార్పు ఓటుహక్కు ప్రపంచ రాజకీయ చరిత్రలో ఓటు హక్కు గొప్ప విప్లవాత్మకమైన మార్పు అభివృధి చెందిన దేశాల కంటే ముందే మన దేశంలో వయోజన ఓటు హక్కును భారత రాజ్యాంగం కల్పించి ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది వేసింది.ఓటు హక్కుతో ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసే అవకాశం పౌరులందరికీ కల్పించింది. ఐదేళ్లకు ఒక సారి జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కును వియోగించుకోవడంతో పాటు తాము కోరుకున్న పాలనను ప్రజలే తెచ్చుకోవచ్చు మన భవిష్యత్తు మన చేతిలోనే ఉంది అన్న విషయాన్ని ఓటు చాటుతుంది. ఓటు రూపములో భవిష్యత్తుకు మనమే బాట వేసుకునే అవకాశాన్ని రాజ్యాంగం కల్పించింది.ఓటు అనే రెండు అక్షరాలు దేశ చరిత్రను మార్చి వేస్తుంది. ప్రభుత్వాలను కూలదొస్తుంది.ఓటు తూటా కంటే గొప్పది.ఓటు హక్కు వజ్రాయుధం ఓటు హక్కును వినయోగించుకోవడం ప్రజల ప్రధాన కర్తవ్యం. ఓటు హక్కుపై విస్తృత ప్రచారంచెయ్యాలి కుల మతాలకు అతీతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**ఓటుహక్కు వినియోగం సార్వత్రిక ఎన్నికలు :** భారత దేశములో 2023 జనవరి 1 నాటికి నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 95 '50 '25'694 చేరింది. దేశంలో జనభాతో పాటు ఓటర్ల సంఖ్య పెరుగుతుంది.ఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచటానికి ఎన్నికల కమిషన్ తీసుకున్న చర్యలు పోలింగ్ శాతం పెంచడంలో విపలమైనాయి. ఓటర్లలో 3 వ వంతు పోలింగ్ కు దూరంగా ఉంటున్న స్థితి కొనసాగు తుంది. దేశంలో 1951 నాటికి నమోదైన ఓటర్ల సంఖ్య 68 కోట్లు 2023 నాటికి 94.50 కోట్లకు పెరిగింది .యువకులు పట్టణ నగర ప్రాంతాలలో ఓటర్లు పోలింగులో పాల్గొనడం లేదు.గత లోకసభ సార్వత్రిక ఎన్నికల్లో 3 వవంతు ఓటర్లు పోలింగుకు దూరంగా ఉన్నారని ఎన్నికల కమిషన్ పేర్కోవడం గమనార్హం దేశములో 1951 లో నమోదైన ఓటర్లు 17.32 కోట్లు వుండగా 45.57 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కు వినియోగించుకున్నారు. దశాబ్దాలుగా దేశంలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరిగిన ఓటు హక్కు వినియోగించుకునే ఓటర్ల సంఖ్య పెరుగుక పోవడం శోచనీయం. 1957 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్ల సంఖ్య19.37 కోట్లు ఉండగా అందులో 47.74 శాతం ఓటర్లు మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నరు. ఓటర్ల పోలింగ్ శాతాన్ని 75 శాతానికి పెంచటానికి ఎన్నికల కమి షన్ కసరత్తు చేస్తుంది. 2014 లో దేశంలో నమోదైన ఓటర్ల సంఖ్య 83.4 కోట్లు పోలింగ్ శాతం 66.44 వుంది.2019 లో లోకసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో నమోదైన మొత్తం ఓటర్ల సంఖ్య 91.2 కోట్లు పోలింగ్ శాతం 67.4. శాతం మించలేదు.2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 30 కోట్ల మంది పోలింగ్ బూతుకు వెళ్లలేదని ఓటు హక్కు వినియోగించుకోలేదని ఎన్నికల కమిషన్ నిర్ధారించింది. పట్టణ నగర ప్రజలు యువకులు విద్యావంతులు వలస కార్మికులు ఓటువేయని వారిలో ఉన్నారని తేలింది.ఇటీవల హిమాచల్ ప్రదేశ్ గుజరాత్ అసెంబ్లీలకు జరిగిన ఎన్నికల్లో పట్టణ ప్రజలు పోలింగ్ లో పాల్గొనకుండా వున్న ఉదాసీన వైఖరిని ఎన్నికల కమిషన్ గుర్తించింది.

**ఉన్న చోటే ఓటు హక్కు వినియోగం రిమోట్ ఓటింగ్ విధానం**
స్వరాష్ట్రములో ఓటరుగా నమోదైన వారు వివిధ కారణాల వల్ల వేరువేరు చోట్లకు వలస వెళ్లిన క్రమములో ఓటు హక్కు వినియోగించుకునే స్థితిలో లేరు. వారి కొరకు రిమోట్ ఓటింగ్ విధానం నూతన సాంకేతికతను ఎన్నికల కమిషన్ ప్రతిపాదించింది. వినూతనమైన కమ్యూనికేషన్ వ్యూహాల మీద ఎన్నికల కమిషన్ దృష్టిపెట్టింది.

**రాజకీయ ఏకాభిప్రాయం**
రిమోట్ ఓటింగ్ విధానం మీద దేశములో వున్న జాతీయ ప్రాంతీయ పార్టీలు ఉప ప్రాంతీయ పార్టీల ఏకాభిప్రాయం కావాలి. ఎన్నికల కమిషన్ ప్రతిపాదించిన సంస్కరణలకు ఇచ్చిన సూచనలకు రాజకీయ పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేసిన సంఘటనలు చాలా తక్కువగా ఉన్నాయి.1962 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 55.42 శాతం ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు 2009 లో జరిగిన ఎన్నికల్లో 71.70 శాతం ఓటర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.2019 లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో మొత్తం ఓటర్లు 91.20 కోట్లు ఉండగా 67.40 శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు

**ప్రస్తుతం తెలంగాణలో ఓటర్ల వివరాలు బీ** పురుషులు 15048250 స్త్రీలు 14924718 థర్డ్ జెండర్. 1951ఎన్ ఆర్ ఐ 2740 రక్షణ రంగములో పనిచేసే సేవారంగం 15282 మొత్తం 2 99 92941 వున్నారు. ఓటర్లను తమ ఓటు హక్కు వినియోగం మీద పోలింగ్ బూతుల వారిగా అవగాహన చైతన్యం కలిగించాలి.

**ఎన్నారై ఓటర్లు ఆన్లైన్ ఓటింగ్ :** ప్రపంచ వ్యాప్తంగా వివిధ దేశాలలో 2.2 కోట్ల మందికి పైగా ఎన్ 'ర్ ' ఐ ఓటర్లు ఉన్నట్లు అంచనా వీరికి త్వరలో ఒక చట్టం తేవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఆన్లైన్ ఓటింగ్ విధానం రిమోట్ ఓటింగ్ విధానం అమల్లోకి వస్తే ఎన్ 'ఆర్ 'ఐ లు తమ వోటు హక్కును వినియోగించుకునే అవకాశం కలుగుతుం ది. ఓటింగ్ శాతం పెంచడానికి తీసుకోవలసిన చర్యలు ఎన్నికల కమిషన్ నిరంతరం ఓటర్ల నమోదు కొత్తవోటర్ల చేరికలు డూప్లికేటే ఓటర్ల ను దొంగఓటర్లను ఓతర్ల జాబితా నుండి తొలగించే కార్యక్ర మా న్ని సమర్థవంతంగా చేపట్టాలి.కళాశాల స్థాయిలో ఓటర్ల నమోదు కేంద్రాలను ఏర్పాటు చెయ్యాలి ఎలక్షన్ లిట్రిసీ క్లబ్ లను నిర్వహించాలి.

**ఎన్నికల అక్షరాస్యత :** బలమైన ప్రజాస్వామ్యం కొసం ఎన్నికల అక్షరాస్యత పరివ్యాప్తిలో యువజన మహిళా స్వశక్తి సంఘాలు పౌర సమాజం స్వచ్ఛంధ సామాజిక సేవా సంస్థలు క్రియాశీలక పాత్ర పోషించాలి నిర్బంధ ఓటింగ్ విధానం సంస్కరణలు చట్టాల ప్రభు త్వం నిర్బంధ ఓటింగ్ విధానం అమల్లోకి తేవాలి.అందుకు అవసర మగు బిల్లు లోకసభలో ప్రవేశ పెట్టి సమగ్ర ఎన్నికల చట్టాలను రూపొం దించాలి. భారత మాజీ రాష్ట్రతి అబ్దుల్ కలాం పేర్కొన్నట్లు మొత్తం ఓటర్లలో 90శాతంఓటింగ్ జరిగితే దేశం అభివృద్ధి పథంలో ముం దుకు సాగుతుంది అన్న వాక్య యువతకు పట్టణ ఓటర్లకు కనువిప్పు కావాలి..యువత ఓటువే యడం మీద ఆసక్తి చూపడం లేదు.ఓటు విలువ మీద విస్తృత స్థాయిలో ప్రచారం చెయ్యాలి ప్రజాస్వామ్యానికి ఓటు వజ్రాయుధం గ్రామ సభ పురపాలక నగర పాలక సంస్థలు ప్రతి 3.నెలలకు ఒక సారి ఓటు హక్కు వినియోగం ఓటు నమోదు దొంగ ఓటర్ల గుర్తింపు తొలగింపు మీద సమావేశాలు నిర్వహించి ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం పై అవగాహన చైతన్యం కలిగించాలి.

**ఓటు హక్కు వినియోగం మీడియా :** మీడియా టివి సినిమా ప్రచార ప్రసార సాధనాలు మాధ్యమాలు ఓటు హక్కు వినియోగం ఓటు విలువ ఓటింగ్ విధానం పట్ల ప్రచారం చెయ్యాలి. ఓటరుగా వున్నందుకు గర్వపడుతున్నాను ఓటు వేయడానికి సిద్దంగా వున్న అనేది నినాదం కాకుండా ఓటర్ల విధానం కావాలి. లోకసభ' శాసన సభ 'స్థానిక సంస్థల ఎన్నికల్లో విధిగా ఓటర్లు ఓటు హక్కు వినియోగిం చుకోవాలి. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా సమర్ధులైన అభ్యర్థులకు ఓటువేసి ఉత్తమ అభ్యర్థులను ఎన్నుకుంటామని ప్రతిజ్ఞ చెయ్యాలి. అప్పుడే ప్రజలచేత ప్రజల కొరకు ప్రజలు ఏర్పరుచుకున్న ప్రభుత్వం ఏర్పడుతుంది.భలమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రగతి పురోగతి సంక్షేమం సిద్ధించి దేశ సర్వతో ముఖాభివృద్ధి సాధ్యమౌతుంది.

# ఒత్తిడిని జయిస్తే మీరే విజేతలు

విద్యార్థి లో నిగూఢంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి సమాజానికి మంచి పౌరుడిగా అందించి, జాతి సంపదను సమున్నతంగా పెంచడానికి ఉపయోగపడే అద్భుతమైన నిచ్చేనలే ఈ పరీక్షలు. విద్యార్థి సంవత్సరమంతా చదువుకున్న చదువుకు ఫలితంగా మార్కులను ధ్యాన రాసులు మెమో రూపంలో అందుతాయి. ఈ నేపథ్యంలో ప్రతి విద్యార్థి పరీక్షల సమయంలో సానుకూల దృక్పథాలు అలవర్చుకోవాలి. పరీక్షలు అనే భయం పక్కన పెట్టి నిర్దేశించుకున్న సమయం ప్రకారం చదువుకోవాలి. ఈ సంవత్సరం మార్చిలో జరిగే ఇంటర్ , పదవ తరగతి విద్యార్థుల వార్షిక పరీక్షలు ప్రారంభం కానుంది. విద్యార్థి సంవత్సరం పొడవునా చదివినా విద్యార్థుల వారి భవిష్యత్తుపై కొండంత ఆశలు పెట్టుకున్న వారి తల్లిదండ్రులకు సమయం దగ్గర పడుతుంది. పదవ తరగతి విద్యార్థుల రాసే వార్షిక పరీక్షలు విద్యార్థుల భవిష్యత్తుపై ఆధారపడి ఉంటుంది. వార్షిక పరీక్షలు దగ్గర పడుతున్న సమయంలోనే కొన్నిచోట్ల విద్యార్థులలో ఒత్తిడి పెరిగిపోతూ ఉంటుంది. కొంత మేరకు ఒత్తిడి కూడా లేకుండా ఉండటం ఉత్తమం . అయితే ఎట్టి పరిస్థితుల్లో అనవసరమైన ఒత్తిడికి గురి కాకూడదు . పరీక్షలు సిద్ధమవుతున్న సమయంలో కొన్ని మెళకువలు తప్పనిసరిగా పాటించాలి. ఇప్పటికే దాదాపు చాలా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థుల సిలబస్ పూర్తయింది . 80 శాతం సమయం పునఃశ్చరణకు , 20 శాతం సమయం కొత్త కొత్త అంశాలు నేర్చుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. రోజంతా ఒకే సబ్జెక్టును చదవకుండా వివిధ సబ్జెక్టులు చదువుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. కొంత మంది విద్యార్థులు గ్రూపు సబ్జెక్టులకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ లాంగ్వేజెస్ సబ్జెక్టును నిర్లక్ష్యం చేస్తారు. అలా కాకుండా రెండింటినీ సమ ప్రాధాన్యత ఉండే విధంగా చూసుకోవాలి. వార్షిక పరీక్షల సమయంలో చదువుతో పాటు ఆహారము, నిద్ర, వ్యాయామానికి తగిన ప్రాధాన్యత ఇస్తుండాలి. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు వాళ్ళ తల్లిదండ్రులు మంచి ఆహారం అందించాలి. సానుకూల దృక్పథం విద్యార్థి మెదడు ఇంకా శరీరం చురుకుగా పని చేయాలంటే పౌష్టికాహారం తీసుకోవాలి. ప్రతిరోజు ఒకే సమయానికి పోషక విలువలతో కూడిన తగిన ఆహారం తీసుకోవడం అలవాటు చేసుకోవాలి. జంక్ ఫుడ్ , శీతల పానీయాలు, ఐస్ క్రీం లాంటి వాటికి దూరంగా ఉండాలి. సమయానికి దొరికే తాజా పండు, డ్రైఫ్రూట్స్, పాలు , కోడిగుడ్లు వంటి ఆరోగ్యకరమైన ఆహారానికి ప్రాధాన్యత ఇవ్వాలి . ప్రతిరోజు సమయానికి నిద్రపోయేలా చూడాలి. తోడుగా ఉండి మానసికంగా ధైర్యాన్ని అందించాలి ఏదైనా పరీక్ష సరిగ్గా రాయకపోతే కుంగిపోకుండా ఉండేందుకు తగిన సూచనలు , సలహాలు ఇస్తూ ప్రోత్సహించాలి. విద్యార్థి విజయం అనేది కేవలం చదువు మీదనే కాకుండా ఆహారం , నిద్ర, విశ్రాంతి, సానుకూల దృక్పథం లాంటి అంశాలపై ఆధారపడి కూడా ఉంటుంది. పరీక్షల సమయంలో కచ్చితంగా కనీసం 7 గంటల పాటు నిద్రించాలి. ఒక గంట సమయం చదివిన తర్వాత మెదడుకు ఐదు నిమిషాలు విరామం ఇవ్వాలి . విద్యార్థులు దానితో తిరిగి ఉత్సాహంతో చదవగలుగుతారు. కొద్దిసేపు ఉదయం పూట సూర్య కాంతి ఉదయించే సమయంలో నడక, పచ్చని మొక్కల మధ్య నడవడం లాంటిది చేయాలి. టీవీ , మొబైల్స్, సోషల్ మీడియాకు కొంతకాలం దూరంగా ఉంటే మంచిది.
సిలబస్ ఎక్కువగా ఉన్న సబ్జెక్టు తో పాటు గణితం, ఇంగ్లీష్ లపై సబ్జెక్టుపై విద్యార్థులు ఎక్కువగా దృష్టి పెట్టాలి . పరీక్షల సమయంలో ఎట్టి పరిస్థితులలోను ఇతరుల మీద ఆధార పడకూడదు. ఒకరితో పోల్చుకుంటూ చదవడం అసలు చేయరాదు. పరీక్షకు సంబంధించిన



ముఖ్యమైన అంశాలను మీ నోటు పుస్తకంలో రాసుకోవాలి. పూర్తయిన వాటిని ఎప్పటికప్పుడు టిక్ చేసుకుంటూ ఉంటే విద్యార్థులకు ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ప్రతి సబ్జెక్టు కనీసం ఐదు మోడల్ ప్రశ్న పత్రాలను ప్రిపేర్ కావడం చేయాలి. ఒంటరిగా చదవడం కంటే ఇద్దరు లేదా ముగ్గురు బృందంగా ఏర్పడి చదవడం మంచి ఫలితాలను ఇస్తుంది. తాము ఏ సబ్జెక్టు బాగా చదివారో, ఏ సబ్జెక్టులో సరిగా చదవలేదో నిజాయతీగా సమీక్షించుకోవాలి. ప్లాన్ చేసుకొని చదువుకుంటే మార్కులను పెంచుకోవడం సాధ్యం అవుతుంది. మీ యొక్క సందేహాలను ఉపాధ్యాయులు, తోటి స్నేహితుల ద్వారా ఎప్పటికప్పుడు తీర్చుకోవాలి. పరీక్షలలో బొమ్మలు, మ్యాపు ల ద్వారా ఎక్కువ మార్కులు పొందే అవకాశం ఉంటుంది. అదే విధంగా వర్తమాన విషయాలపై కూడా అవగాహన కలిగి ఉండాలి. విషయాలను బట్టి పట్టకుండా అర్దం చేసుకోని చదివితే బాగా గుర్తుంటాయి. ఈ వార్షిక పరీక్షలలో జాగ్రత్తలు పాటిస్తూ పరీక్షలు రాస్తే మంచి మార్కులు పొందవచ్చును . అదే విధంగా అవసరమైన ఆకర్షణలకు దూరంగా ఉండాలి. వివాదాలకు దూరంగా ఉండాలి. పరీక్ష కేంద్రాల గురించి ముందే తగిన సమాచారం తెలుసుకోవాలి. ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా ఉండాలి. పరీక్ష అంటే జీవితానికి అగ్నిపరీక్ష కాదు. ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని నిరుత్సాహ పడకుండా మన ప్రయత్నాన్ని కొనసాగించాలి. పరీక్షలకు అనవసరమైన ఒత్తిడికి గురి కాకూడదు.

**లకావత్ చిరంజీవి , 99630 40969**

suryachitramagazine@gmail.com
సూర్య సినిమా


## సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ లో 'రెట్రో'



విభిన్న చిత్రాలు, పాత్రలలో ప్రేక్షకుల హృదయాలలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నారు ప్రముఖ నటుడు, జాతీయ అవార్డు విజేత సూర్య. ప్రస్తుతం సూర్య నటిస్తున్న రెట్రో చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి. టీజర్‌తో అందరి దృష్టిని ఆకర్షించిన ఈ చిత్రం మే 1న విడుదలకు సిద్ధంగా ఉంది. ఈ సినిమా తెలుగు రాష్ట్రాల థియేట్రికల్ రైట్స్‌ను ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సొంతం చేసుకుంది.

ఒక వైపు వరుస సినిమాలను నిర్మిస్తూ భారీ విజయాలను అందుకుంటున్న సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, మరోవైపు పంపిణీ రంగంలోనూ తనదైన ముద్ర వేస్తోంది. లియో (తమిళం), దేవర (తెలుగు), భ్రమయుగం (మలయాళం) వంటి చిత్రాలను తెలుగునాట విజయవంతంగా పంపిణీ చేసింది. ఇప్పుడు తెలుగులో రెట్రో చిత్రాన్ని విడుదల చేస్తుంది. సితార పంపిణీ చేస్తుందంటే, తెలుగు రాష్ట్రాల్లో భారీ విడుదల ఉంటుందని ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సూర్య తెలుగు అభిమానులు థియేటర్లలో పండుగ జరుపుకునేలా ఘనంగా రెట్రో విడుదల ఉండనుంది.

ప్రతిభగల దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో రెట్రో రూపొందుతోంది. భారీ తారాగణంతో, అద్భుతమైన సాంకేతిక బృందంతో, కార్తీక్ సుబ్బరాజ్ శైలి విలక్షణమైన దర్శకత్వ ముద్రతో.. ప్రేక్షకులకు గొప్ప అనుభూతిని కలిగించేలా రెట్రో రూపుదిద్దుకుంటోంది. ప్రచార చిత్రాలు కూడా విశేషంగా ఆకట్టుకోవడంతో, ఈ ఏడాది ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా రెట్రో నిలిచింది. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన నిర్మాణాంతర కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి.

## ధనుష్, నాగార్జున, శేఖర్ కమ్ముల జూన్ 20న 'కుబేర'

సూపర్ స్టార్ ధనుష్, కింగ్ నాగార్జున, రష్మిక మందన్న, నేషనల్ అవార్డ్-విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల హైలీ యాంటిసిపేటెడ్ పాన్-ఇండియన్ మూవీ 'కుబేర' మేకర్స్ రిలీజ్ డేట్ లాక్ చేశారు. కుబేర జూన్ 20, 2025న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది. ధనుష్, నాగార్జున, రష్మిక మందన్న, జిమ్ సర్భ్ లతో కూడిన అద్భుతమైన తారాగణంతో కుబేర భారతీయ సినిమాలో గేమ్-ఛేంజర్‌గా నిలుస్తుం దని హామీ ఇస్తోంది.

**క్యారెక్టర్ బేస్డ్ నరేటివ్స్‌తో అదరగొట్టే** శేఖర్ కమ్ముల ఈ చిత్రాన్ని నెవర్ బిఫోర్ గా తీర్చిదిద్దారు, ఇది ఈ సంవత్సరంలో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రాలలో ఒకటిగా నిలిచింది. రిలీజ్ డేట్ పోస్టర్ నాగార్జున, ధనుష్‌లను ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్స్ తో అద్భుతంగా ప్రజెంట్ చేసింది, జిమ్ సర్భ్ బ్యాక్ డ్రాప్ లో నిలబడి ఉండడం ఇంట్రెస్టింగ్ గా ఉంది. సినిమాలోని నాలుగు ప్రధాన పాత్రలను పరిచయం చేసిన ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ అద్భుతమైన స్పందన తో అంచనాలను పెంచింది. శేఖర్ కమ్ముల అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌తో కలిసి ఎస్‌విసిఎల్‌ఎల్‌పి పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్ రావు ఈ చిత్రాన్ని హై బడ్జెట్ హై ప్రొడక్షన్ వాల్యూస్ తో నిర్మిస్తున్నారు.



## అక్షయ్ కుమార్, విష్ణు మంచు చేతుల మీదుగా 'కన్నప్ప' టీజర్

ముంబైలో జరిగిన ప్రత్యేక మీడియా ఈవెంట్‌లో 'కన్నప్ప' టీజర్‌ను ఆవిష్కరించారు. బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, నటుడు, నిర్మాత విష్ణు మంచు, దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ ఈ కార్యక్రమంలో సందడి చేశారు. సినిమా ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ శ్రీ వినయ్ మహేశ్వరి ఆధ్వర్యంలో ఈ ఈవెంట్ గ్రాండ్ సక్సెస్ అయింది. ప్రత్యేకంగా ప్రదర్శించిన ఈ కన్నప్ప టీజర్ అందరినీ ఆకట్టుకుంది. అక్కడి మీడియా ప్రతినిధులు కన్నప్ప టీజర్ మీద ప్రశంసలు కురిపించారు. ముఖేష్ కుమార్ సింగ్ దర్శకత్వంలో డా. మోహన్ బాబు నిర్మించిన ఈ చిత్రం విజువల్ వండర్‌గా ఆడియెన్స్ ముందుకు రాబోతోంది. శివుడి పాత్రలో నటించిన అక్షయ్ కుమార్ ఈ కార్యక్రమంలో



మాట్లాడుతూ.. 'మొదటగా కన్నప్ప ఆఫర్ నా వద్దకు వచ్చినప్పుడు రెండు సార్లు తిరస్కరించాను. కానీ భారతీయ సినిమా ప్రపంచంలో శివుడిగా నేను బాగుంటాను అని విష్ణు పెట్టుకున్న నమ్మకమే నన్ను ఈ సినిమా ఒప్పుకునేలా చేసింది. కన్నప్ప కథ చాలా శక్తివంతమైంది. ఎంతో లోతైన ఎమోషన్స్ ఉంటాయి. విజువల్ వండర్‌గా ఉండబోతోంది. ఈ అద్భుతమైన ప్రయాణంలో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను' అని అన్నారు. విష్ణు మంచు మాట్లాడుతూ.. 'కన్నప్ప కేవలం నాకు ఓ ప్రాజెక్ట్.. ఓ సినిమా కాదు.. ఇది నా జీవిత ప్రయాణం. నేను ప్రస్తుతం భారతదేశంలోని అన్ని జ్యోతిర్లింగాలను సందర్శిస్తున్నాను. కన్నప్ప కథతో నాకు ఆధ్యాత్మిక బంధం ఏర్పడింది. ఇది అచంచలమైన విశ్వాసం, త్యాగానికి సంబంధించిన కథ. ఈ ప్రయాణంలో అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, ప్రభాస్ వంటి దిగ్గజాలు మాతో చేరడం నాకు చాలా గర్వంగా ఉంది. ఎందుకంటే భక్తి, దైవిక శక్తితో నిండిన ఈ కథ ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రతి వ్యక్తికి చేరుతుందని మేము నమ్ముతున్నాం. ఇది సరిహద్దులను దాటి మానవాళి హృదయంతో మాట్లాడే చిత్రం కానుంది'అని అన్నారు.

## అన్ని రకాల అంశాలతో రాబోతోన్న 'గార్డ్ - రివెంజ్ ఫర్ లవ్'

అను ప్రొడక్షన్స్‌లో విరాజ్ రెడ్డి చీలం కథానాయకుడిగా రూపొందిన చిత్రం 'గార్డ్'. రివెంజ్ ఫర్ లవ్ అనే ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రం ఫిబ్రవరి 28న విడుదల కాబోతోంది. ఈ సినిమాలో మిమీ లియానార్డ్, శిల్పా బాలకృష్ణ కథానాయికలుగా నటించారు. జగ పెద్ది దర్శకత్వంలో అనసూయ రెడ్డి ఈ సినిమాను నిర్మించారు. చిత్ర ప్రమోషన్స్‌లో భాగంగా హీరో విరాజ్ రెడ్డి చీలం మీడియాతో ముచ్చటించారు. ఆయన ఏం చెప్పారంటే?



మాది నిజామాబాద్. ఉన్నత చదువుల కోసం ఆస్ట్రేలియాకు వెళ్లి సెటిల్ అయ్యాను. చిన్నప్పటి నుంచీ నాకు సినిమాలంటే ఇష్టం. అక్కడే యాక్టింగ్ స్కూల్‌కు వెళ్లాను. ఈ మూవీ మొత్తాన్ని కూడా ఆస్ట్రేలియాలోనే షూట్ చేశాం. నేను అక్కడే ఉండే వాడ్ని కాబట్టి అక్కడ షూట్ చేశాం. కరోనా తరువాత ఈ మూవీని చేశాం. కొత్త వాళ్లే అయినా కూడా అంతా ట్రైనింగ్ తీసుకున్న యాక్టర్లతోనే ముందుకు వెళ్లాం.

ఆస్ట్రేలియాలో సినిమా తీశాం. కానీ స్టోరీ మాత్రం మనదే. తెలుగు వాళ్ల వైబ్ ఎలా ఉంటుందో సినిమా కూడా అలానే ఉంటుంది. కాకపోతే ఆస్ట్రేలియా ఫ్లేవర్ ఉంటుంది. అక్కడి ఓ సెక్యూరిటీ గార్డ్ లైఫ్ ఎలా ఉంటుందో చూపించాను. ఇక్కడ సెక్యూరిటీ గార్డ్ లైఫ్ వేరేలా ఉంటుంది. కానీ ఆస్ట్రేలియాలో సెక్యూరిటీ గార్డ్ అన్నా కూడా బీఎండబ్ల్యూ కూడా ఉంటుంది.

హారర్, యాక్షన్, కామెడీ, రివేంజ్ ఇలా అన్ని అంశాలతో ఈ మూవీని తీశాం. ముఖ్యంగా హారర్ కామెడీ, రివేంజ్ డ్రామా అని చెప్పొచ్చు. ఈ కథలో అన్ని రకాల అంశాలుంటాయి. పూర్తిగా హీరోయిజం చూపించే పాత్ర కాదు. కథకు తగ్గట్టుగా అన్ని రకాల ఎమోషన్స్‌ను చూపించాల్సి ఉంటుంది. ఓ కొత్త హీరోకి ఇంత కంటే మంచి డెబ్యూ దొరకదు. టీజర్, ట్రైలర్ చూసిన వారంతా మెచ్చుకున్నారు.

గార్డ్ మూవీతో పాటుగా నాది ఇంకో మూవీ కూడా రెడీ అవుతోంది. డైరెక్టర్ జగ నాకు ముందు నుంచీ తెలుసు. హారర్ జానర్ అయితే కొత్త వాళ్లు అయినా కూడా జనాలకు ఎక్కువగా దగ్గర అయ్యే ఛాన్స్ ఉంటుంది. అందుకే నేను కష్టపడి సంపాదించింది అంతా కూడా ఈ మూవీకే పెట్టాను. ఈ సినిమా తరువాత మళ్లీ జీరోతో ప్రారంభించాలి.

## చరిత్ర సృష్టించిన లక్కీ భాస్కర్

దుల్కర్ సల్మాన్ కథానాయకుడిగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో రూపొందిన చిత్రం లక్కీ భాస్కర్. సితార ఎంటర్‌టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. అక్టోబర్ 31, 2024 న విడుదలైన థియేటర్లలో విడుదలైన ఈ చిత్రం విమర్శకుల ప్రశంసలతో పాటు, ప్రేక్షకుల మెప్పు పొందింది. బాక్సాఫీస్ దగ్గర కాసుల వర్షం కురిపించిన లక్కీ భాస్కర్, దుల్కర్ సల్మాన్ కెరీర్ లోనే అత్యధిక వసూళ్లు రాబట్టిన చిత్రంగా నిలిచింది. తాజాగా ఈ చిత్రం మరో చరిత్ర సృష్టించింది. ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో లక్కీ భాస్కర్ చిత్రం స్ట్రీమింగ్ అవుతోంది. ఈ చిత్రానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ ప్రియులు బ్రహ్మరథం పడుతున్నారు. దాంతో నెట్‌ఫ్లిక్స్‌లో వరుసగా 13 వారాల పాటు ట్రెండ్ అయిన మొదటి దక్షిణ భారతీయ చిత్రంగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కట్టిపడేసే కథా కథనాలు, నటీనటుల అద్భుత నటన, సాంకేతిక నిపుణుల పనితీరు.. ఇలా అన్నీ తోడై లక్కీ భాస్కర్ ను గొప్ప చిత్రంగా నిలిపాయి. అందుకే అప్పుడు థియేటర్లలో, ఇప్పుడు ఓటీటీలో ఈ స్థాయి స్పందన లభిస్తోంది. ఈ చిత్రం యొక్క వైవిధ్యమైన కథాంశం, భాషతో సంబంధం లేకుండా అందరి మన్ననలు పొందుతోంది. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం కథకి ప్రాణం పోసింది. ఇక భాస్కర్ పాత్రలో ఒదిగిపోయిన దుల్కర్ సల్మాన్, తన అత్యుత్తమ నటనతో సినిమాని మరో స్థాయికి తీసుకెళ్ళారు. అలాగే చిత్రాన్ని ప్రేక్షకుల హృదయాల్లో నిలిచిపోయేలా చేశారు.



## వెంచ్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రీమియర్‌గా 'దిఐ'

ప్రఖ్యాత భారతీయ నటి శ్రుతి హాసన్ డాఫ్నే ష్మోన్ దర్శకత్వం వహించిన సైకలాజికల్ థ్రిల్లర్ 'ది ఐ'తో గ్లోబల్ ఆడియెన్స్‌కు పరిచయం కాబోతోన్నారు. ఫిబ్రవరి 27 నుండి మార్చి 2, 2025 వరకు జరిగే హర్రర్, స్కెన్స్ ఫిక్షన్, ఫాంటసీ చిత్రాలను 5వ వెంచ్ ఫిల్మ్ ఫెస్టివల్ గ్రాండ్‌గా జరగబోతోంది. ఈ ఈవెంట్ ప్రారంభ ఫీచర్‌గా 'ది ఐ' చిత్రం ఇండియా తరుపున ప్రీమియర్ కానుంది. దయానా (శృతి హాసన్) తన భర్త ఫెలిక్స్ (మార్క్ రౌలీ) కోసం చేసే ప్రయాణమే ఈ 'ది ఐ'. చనిపోయిన తన భర్తను మళ్లీ తిరిగి తీసుకు వచ్చేందుకు వచ్చే ప్రయత్నాలు ఎంతో ఆసక్తిగా ఉండబోతోన్నాయని టీజర్ చూస్తేనే అర్థం అవుతోంది. తన భర్తను వెనక్కి తిరిగి తెచ్చుకునేందుకు భార్య చేసే త్యాగాలు ఏంటి? ప్రయత్నాలు ఏంటి? అన్నది ఆసక్తికరంగా మారింది. గ్రీస్, ఏథెన్స్, కోర్ఫులోని అందమ్కైన లొకేషన్‌లో చిత్రీకరించిన సీన్లు ఆడియెన్స్‌ను మెప్పించేలా ఉన్నాయి. 2023లో లండన్ ఇండిపెండెంట్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో, గ్రీక్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో'ది ఐ'ని ప్రదర్శించిన తర్వాత ప్రాజెక్ట్‌పై అందరిలోనూ మరింతగా ఆసక్తి నెలకొంది. ఈ సందర్భంగా శృతి హాసన్ మాట్లాడుతూ.. 'సైకలాజికల్ థ్రిల్లర్‌లు ఎప్పుడూ నన్ను ఆకర్షిస్తూనే ఉంటాయి. మానవ భావోద్వేగాలు, దుఃఖం, అతీంద్రియ శక్తులు వంటి కాన్సెప్ట్‌లతో తీసే సినిమాలంటే నాకు చాలా ఇష్టం. మొత్తం మహిళల నేతృత్వంలోని ప్రొడక్షన్ హౌస్‌లో ఈ ప్రాజెక్ట్‌ను రూపొందించడం విశేషం. చలనచిత్ర పరిశ్రమలో మహిళలకు మద్దతు ఇవ్వాలనే నా అభిరుచికి అనుగుణంగా ఈ ప్రాజెక్ట్ ఉంటుంది' అని అన్నారు.



## అబ్సెషన్ మూవీ పోస్టర్ లాంచ్

న్యూ విజన్ సెల్యూలైడ్స్ బ్యానర్ పై రవి నాలమ్ నిర్మిస్తున్న తాజా చిత్రం అబ్సెషన్ టైటిల్, పోస్టర్ లాంచ్ కార్యక్రమం జరిగింది. ఈ చిత్రాన్ని రాకేష్ శ్రీపాద దర్శకత్వం వహిస్తున్నారు. క్రైమ్ థ్రిల్లర్ గా తెరకెక్కుతున్నట్లు పోస్టర్ చూస్తుంటే అర్థం అవుతుంది. టైటిల్ పోస్టర్ ను ప్రముఖ కొరియోగ్రాఫర్ గణేష్ మాస్టర్ చేతుల మీదుగా అవిష్కరించారు. పోస్టర్ లాంచ్ చేసిన అనంతరం మూవీ యూనిట్ తో గణేష్ మాస్టర్ మాట్లాడారు. అబ్సెషన్ టైటిల్ చాలా కొత్తగా ఉందని, హాలీవుడ్ పేరును తలపించేలా ఉందని, పేరు మాత్రమే కాకుండా పోస్టర్ కూడా అలానే ఉందని పేర్కొన్నారు. అనీష్ రాజ్ దేశ్ ముఖ్ అందించే సాంగ్స్ కచ్చితంగా బాగుంటాయని, త్వరగా పాటలు పూర్తి అయితే వినాలని ఉందని అన్నారు. డైరెక్టర్ రాకేష్ శ్రీపాద విజన్ ఎలా ఉంటుందో ఒక పోస్టర్ తోటే చెప్పారు అని తెలిపారు. సినిమాను అద్భుతంగా తెరకెక్కించి మంచి విజయం సాధించాలని గణేష్ మాస్టర్ పేర్కొన్నారు.



## మజాకాకి అద్భుతమైన రెస్పాన్స్ ఇచ్చిన ఆడియన్స్‌కి బిగ్ థాంక్స్

పీపుల్స్ స్టార్ సందీప్ కిషన్, ధమాకా మేకర్ త్రినాధరావు నక్కిన లేటెస్ట్ నవ్వుల బ్లాక్ బస్టర్ మజాకా. ఈ చిత్రాన్ని ఎకె ఎంటర్టైన్మెంట్స్, హాస్య మూవీస్ బ్యానర్స్ పై రాజేష్ దండా నిర్మించారు. ఈ ఫ్యామిలీ ఎంటర్టైనర్ లో రీతు వర్మ హీరోయిన్. మన్మధుడు ఫేమ్ అన్షు, రావు రమేష్ కీలక పాత్రలు పోషించారు. శివరాత్రి కానుకగా ఫిబ్రవరి 26న విడుదలైన ఈ చిత్రం అద్భుతమైన రెస్పాన్స్ తో బ్లాక్ బస్టర్ హిట్ ని అందుకొని సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ నవ్వుల బ్లాక్ బస్టర్ మజాకా థాంక్స్ మీట్ ని నిర్వహించారు. థాంక్స్ మీట్ లో సందీప్ కిషన్ మాట్లాడుతూ.. అందరికీ థాంక్యు. ఈ సినిమా చేసినందుకు చాలా సంతోషంగా ఉన్నాను. ఈ సినిమాకి అందరూ చాలా ప్రేమతో పని చేశారు. మా డైరెక్షన్ డిపార్ట్మెంట్ కి ప్రొడక్షన్ డిపార్ట్మెంట్ కి అందరికీ థాంక్స్. ముందుగా ప్రసన్న గారికి థాంక్స్ చెప్పాలి. నేను త్రినాథ్ గారు కలిసి పని చేయాలని కోరిక ప్రసన్న గారికే ఎక్కువుంది. చాలా సంవత్సరాలుగా అనుకున్నాం. ఫైనల్ గా మజాకాతో కుదిరింది. నేను చాలా ఎంజాయ్ చేసిన సినిమా ఇది. పిల్లలు, పెద్దలు థియేటర్ కి వెళ్లి పగలబడి నవ్వుకోవాలని ఉద్దేశంతో ఈ సినిమా చేశాం. నేను ఈ సినిమాని థియేటర్స్ లో చూశాను. ఆడియన్స్ చాలా ఎంజాయ్ చేస్తున్నారు. చివర్లో ఎమోషనల్ గా కనెక్ట్ అయ్యారు. ఆడియన్స్ రెస్పాన్స్ కి బిగ్ థ్యాంక్స్.




PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185, SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.